RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :70 || హైదరాబాద్ || శనివారం, ఏప్రిల్ 06, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# ఏప్రిల్ 7వ నుండి నుంచి 9 వరకు వర్ష ప్రభావం

## ఎండల వేడితో అల్లాడుతున్న వారికి వాతావరణ శాఖ తీపి కబురు



హైదరాబాద్ ఏప్రిల్ 5 : గత కొన్నిరోజుల నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 9 అయ్యిందంటే చాలు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. అత్యవసరం అయితేనే బయటకు వస్తున్నారు. ఎండల వేడితో అల్లాడుతున్న వారికి హైదరాబాద్ వాతావరణ శాఖ తీపి కబురు తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తాయని చల్లని సమాచారం ఇచ్చింది. ఆదివారం (ఏప్రిల్ 7వ తేదీ) నుంచి మంగళవారం వరకు వర్ష ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఏప్రిల్ 8 సోమవారం రోజున ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీమ్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాలలో వర్ష ప్రభావం ఉండనుంది. ఆ మరుసటి రోజు కామారెడ్డిలో వర్షం కువనుందని పేర్కొంది. వర్షమే కాదు ఉరుములు, మెరుపులు, పిడుగులు కూడా పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.

**హైదరాబాద్‌లో మాత్రం నో**

మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవవు. కొన్ని చోట్ల మాత్రమే వర్ష ప్రభావం ఉంటుంది. రాజధాని నగరం హైదరాబాద్‌లో వర్ష ప్రభావం లేదు. మిగతా చోట్ల వర్షం పడటంతో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

గురువారం నాడు హైదరాబాద్‌లో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండలో 43.5 డిగ్రీల టెంపరేచర్ రికార్డయ్యింది.



## తీహార్ జైలులో కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి కోర్టు అనుమతి

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 5 : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విచారించేందుకు దర్యాప్తు సంస్థ సీబీఐకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. వచ్చే వారం సీబీఐ అధికారులు జైలులో కవితను ప్రశ్నిస్తారు. జైలు లోనికి ల్యాప్ టాప్, స్టేషనరీ తీసుకొచ్చేందుకు సీబీఐ అధికారులకు కోర్టు అనుమతి ఇచ్చింది. కవితను ప్రశ్నించే ఒక రోజు ముందు జైలు అధికారులకు సీబీఐ సమాచారం ఇవ్వాలని కోర్టు సూచించింది. మహిళా కానిస్టేబుల్ సమక్షంలో ప్రశ్నించాలని సీబీఐ అధికారులకు స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ ఇవ్వాలని కవిత కోర్టును ఆశ్రయించారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



హైదరాబాద్ ఏప్రిల్ 5 : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాహనాన్ని పోలీసులు శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర మండలం ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను పోలీసులకు డిప్యూటీ సీఎం పూర్తిగా సహకరించారు.

డిప్యూటీ సీఎం వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల తర్వాత మేడిగడ్డకు 10వేల మంది రైతులతో కలిసి ముట్టడి

### – పంటలకు నీళ్లు రాకుండా ఎలా ఆపుతారో చూద్దాం

### –పోరాటానికి రైతులంతా సిద్ధంగా ఉండాలని కెసిఆర్ పిలుపు





కరీంనగర్ ఏప్రిల్ 5 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పర్యటన కొనసాగుతున్నది. మొదట కరీంనగర్ రూరల్ జిల్లా ముగ్ధుంపూర్‌లో వర్షాభావంతో ఎండిన పంటలను ఆయన పరిశీలించారు. పంట నష్టంపై ఆరా తీశారు. రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు..అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లిలో పర్యటించారు. గులాబీ దళపతికి రైతులు ఎండిపోయిన వరిపైరుని చూపిస్తూ గోడును మొరపెట్టుకున్నారు.

ఈ సందర్భంగా కేసీఆర్ అన్నదాతలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎన్నికల తర్వాత మేడిగడ్డకు 10వేల మంది రైతులతో కలిసి ముట్టడికి వెళ్దామని పిలుపునిచ్చారు. పంటలకు నీళ్లు రాకుండా ఎలా ఆపుతారో చూద్దామని.. పోరాటానికి రైతులంతా సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం శాభాష్‌పల్లి వద్ద మధ్య మానేరు జలాశయాన్ని పరిశీలించారు.

# కీలక వడ్డీ రేట్లను ప్రకటించిన భారతీయ రిజర్వ్ బ్యాంకు

## రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు :ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్



ముంబై ఏప్రిల్ 5 : భారతీయ రిజర్వ్ బ్యాంకు ఇవాళ కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవ సారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థిక వృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్క్‌లన్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

# అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీం కోర్టు స్టే



న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ మదర్సా బోర్డు విద్యా చట్టం–2004 సెక్యూలర్ సిద్ధాంతంను, రాజ్యాంగంలోని 14 వ ఆర్టికల్ కింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోంది కనుక 'రాజ్యాంగ విరుద్ధం' అంటూ అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుపై సుప్రీం కోర్టు శుక్రవారం స్టే విధించింది. హైకోర్టు ఉత్తర్వుపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే ఇచ్చింది.

తుది విచారణను జూలై రెండో వారం విచారిస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్ నిర్ణయించారు. ధర్మాసనంలో న్యాయమూర్తులు జెబి. పార్దివాలా, మనోజ్ మిశ్రా కూడా ఉన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 28(1) పూర్తిగా ప్రభుత్వ నిధులతో నిర్వహించబడే ఏ విద్యాసంస్థలో మతపరమైన బోధన అందించరాదని , ఆర్టికల్‌లో ఉపయోగించినట్లుగా 'మతపరమైన బోధన' అనే వ్యక్తీకరణను వివరించే 2002 తీర్పును సూచించిందని కోర్టు ఎత్తి చూపింది. చట్టంలోని నిబంధనలను కొట్టివేస్తూ విద్యార్థులందరినీ రాష్ట్రానికి ఇతర ప్రాంతానికి తరలించాలని హైకోర్టు ఆదేశించింది.

# టిక్కెట్ రద్దు ద్వారా రూ.111 కోట్లు సంపాదించిన నార్త్ వెస్టన్ రైల్వే



న్యూ డిల్లీ ఏప్రిల్ 5 : దూర ప్రాంతాలకు వెళ్లాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్ గా రైల్వేలు నిలుస్తున్నాయి. చాలా మంది రైలు ప్రయాణం చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుండటంతో రైల్వేలు కిటకిటలాడుతున్నాయి. సీట్లు దొరకని పరిస్థితి. అందుకే స్వస్థలాలకు వెళ్లాలనుకునేవారు రెండు మూడు నెలల ముందు నుంచే టికెట్ బుక్ చేసుకుంటారు. ఇక పండుగలు, సెలవుల సమయాల్లో ఉండే రద్దీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే కొన్ని కొన్ని సార్లు వివిధ కారణాల వల్ల టికెట్ బుక్ చేసుకున్న తర్వాత ప్రయాణం రద్దు అవుతుంది. దీంతో టికెట్ క్యాన్సిల్ చేసుకుంటారు. టికెట్ క్యాన్సిల్ చేసుకునే సమయంలో మన దగ్గర నుంచి రైల్వే కొంత రుసుమును తీసుకుంటుంది. టికెట్ కోసం చెల్లించిన మొత్తంలో పెనాల్టీని తీసుకుని మిగిలిన డబ్బును మనకు ఇస్తుంది. ఇలా ఒక సంవత్సరంలో రైల్వేలకు ఎంత ఆదాయం వస్తుందంటే..ప్రభుత్వానికి రైల్వేలే అతిపెద్ద ఆదాయ వనరు. రైల్వే బడ్జెట్, ఆదాయాలు రెండూ వేల కోట్ల రూపాయలలో ఉంటాయి. టికెట్ బుకింగ్ మాత్రమే కాకుండా టికెట్ క్యాన్సిలేషన్ ద్వారా కూడా రైల్వేలు ఆదాయాన్ని అర్జిస్తున్నాయి. దేశంలోని మొత్తం 17 జోన్లలో ఈ ఏడాది మార్చి 20 వరకు టిక్కెట్ రద్దు ద్వారా నార్త్ వెస్టన్ రైల్వే రూ.111 కోట్లు సంపాదించింది. దీనిని బట్టి మొత్తం 17 జోన్లకు ఎంత ఆదాయం సమకూరిందో ఊహించుకోవచ్చు. టికెట్ బుక్ చేసుని ప్రయాణం చేయకపోతే రైల్వే ఆ సీటును మరొక ప్రయాణికుడి రిజర్వ్ చేస్తుంది. ఈ రకంగా చేయడం వల్ల రైల్వే రెండు రకాలుగా ఆదాయం సంపాదిస్తుంది. మొదటి ప్రయాణీకుడి నుంచి రద్దు ఛార్జీలు వసూలు చేయడం,

రెండో ప్రయాణీకుడి సీటు ద్వారా సైతం ఆదాయాన్ని పొందుతుంది. కొన్ని కారణాల వల్ల రైళ్లు రద్దు అవుతుంటాయి. ఆ సమయంలోనూ రద్దు ఛార్జీలు మినహాయించి మిగతా నగదును ప్రయాణికుడికి అందిస్తుంది భారతీయ రైల్వే.

# పింఛన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోంది

## టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర విమర్శలు



తూర్పుగోదావరి, ఏప్రిల్ 5 : పింఛన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తండ్రి చనిపోయినప్పుడు, బాబాయ్ చనిపోయినప్పుడు రాజకీయ లబ్ది పొందారన్నారు. వాలంటీర్లను చంపేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్వార్థ ప్రయోజనాల కోసం పింఛన్లకు ఇవ్వాల్సిన రూ.13 వేల కోట్లను దారి మళ్లించారని ఆరోపించారు. మార్చి 30న ఎన్నికల కమిషన్ పింఛన్ల విషయంలో ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. వాలంటీర్లను రాజీనామా చేయాలని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని.. వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం కావాలని పింఛన్ల విషయంలో వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సైకో ముఖ్యమంత్రి వృద్ధులను ఇబ్బందిపెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. శవ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలో ఉన్నాయని విరుచుకుపడ్డారు. జూలైలో ఏప్రిల్ నుంచి మూడు నెలల పింఛన్లు ఒకేసారి ఇస్తానని నేను ప్రకటించటంతో ఇప్పుడు పింఛన్లు ఇస్తున్నారన్నారు. ఏ ప్రాంతంలో ఉన్న పింఛన్లు తీసుకునే సదుపాయం ఉందన్నారు. పింఛన్ల విషయంలో పేదలు ప్రాణాలు తీసిన ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించి పదవి నుంచి వైదొలగాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ కూడా జగన్‌పై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

# సంపాదకీయం

## మహా నేత జగ్జీవన్ రామ్

1934లో జగ్జీవన్‌రామ్ కలకత్తాలో అఖిల భారతీయ రవిదాస్ మహాసభను స్థాపించారు. దళితుల సాంస్కృతిక 'కులగురు వు' అయిన 'గురు రవిదాస్' జయంతి ఉ త్సవాలను పురస్కరించుకుని పలు జిల్లాల్లో రవిదాస్ సమ్మేళనాలను నిర్వహించారు. సాంఘిక సంస్కరణ కోసం ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంఘాన్ని స్థాపించారు. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరా డుతూ, మరోవైపు సాంఘిక సంస్కరణ కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం తీవ్రంగా కృషిచేశారు. భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు, ఈ దేశ పునర్నిర్మాణంతో ముడిపడినది జగ్జీవన్ రామ్ జీవితం. 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లాలోని చంద్వా గ్రామంలో జన్మించారు. అంటరాని, అస్పృశ్యత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా, మేధావిగా రాణించారు. జగ్జీవన్ రామ్ 1922లో పాఠశాలలో చదువుతున్నప్పుడు కుండ లో నీటిని తాగడానికి ఆధిపత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనం, అణచివేతకు గురైనాడు. దళితులకు పాఠశాలల్లో ప్రత్యేక నీటి కుండను ఏర్పాటు చేయడంతో సహించలేక ప్రతి కుండను పగులగొట్టి నిరసన వ్యక్తం చేశారు. కుల వివక్షపై ఆగ్రహంతో జగ్జీవన్ రామ్ స్కూల్లో అందరి కన్నా గొప్ప ప్రతిభను కనబరిచి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బిఎస్‌సి పట్టభద్రుడయ్యారు. జగ్జీవన్‌రామ్ కలకత్తా వచ్చిన ఆరు నెలల్లోనే విల్లింగ్టన్ స్క్వేర్‌లో ముప్పై వేల మంది కార్మికులను కూడగట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయంతో జగ్జీవన్‌రామ్ సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి జాతీయ నాయకుల దృష్టికి ఆకర్షించారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడిదారీ గ్రంథాలతో పాటు ఇతర సోషలిస్టు సాహిత్యం అధ్యయనం చేశారు. బ్రిటిష్ వలసవాద సంకెళు ్ళ తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారు. 1934లో జగ్జీవన్‌రామ్ కలకత్తాలో అఖిల భారతీయ రవిదాస్ మహాసభను స్థాపించారు.

దళితుల సాంస్కృతిక 'కులగురువు' అయిన 'గురు రవిదాస్' జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పలు జిల్లాల్లో రవిదాస్ సమ్మేళనాలను నిర్వహించారు. సాంఘిక సంస్కరణ కోసం ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంఘాన్ని స్థాపించారు. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ, మరోవైపు సాంఘిక సంస్కరణ కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం తీవ్రంగా కృషిచేశారు. ఇంతవరకు దళిత జాతి అభ్యున్నతిలో ఆయన కృషి మరువలేము. తన రాజకీయ జీవితం 28 ఏళ్ళ వయస్సులోనే మొట్టమొదట 1936లో బీహార్ శాసనసభకు ఎంఎల్‌ఏగా గెలవడంతోనే ప్రారంభించారు. అంతేకాకుండా 1937లో బీహారు అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ నుంచి 14 రిజర్వుడు స్థానాలకు అభ్యర్థులను పోటీకి దింపి గెలిపించారు. దీంతో ఒక రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారు. అప్పుడు తమతో చేతులు కలపమని కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు ఆహ్వానం అందింది. 1942 లో జగ్జీవన్ రామ్ బొంబాయిలో అగ్రనేతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ అరెస్టు అయ్యారు. బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ అనేక సభలు, సమావేశాలు, ర్యాలీలను నిర్వహించారు. కానీ అంబేడ్కర్ స్వాతం త్ర్యం సిద్ధించే లోపే తన జాతి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని కోరుకున్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మిక శాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రి వంటి గొప్ప పదవులు అనుభవించారు. దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని పేరు తెచ్చుకున్నారు. కానీ దళిత జాతి అభ్యున్నతిలో తన ముద్ర వేయలేకపోయారు. వాస్తవంగా ఆయన ఈ దేశానికి ప్రధాని కావాల్సిన వ్యక్తి. కులం అనే నీడతో ఉప ప్రధాని పదవికే పరిమితమయ్యారు. అయినా కేంద్ర వ్యవసాయ ఆహార శాఖమంత్రిగా దేశంలోని ఆహార సమస్యల పరిష్కారానికై హరిత విప్లవానికి నాంది పలికారు. 1969 లో అధికార కాంగ్రెస్ పార్టీకి జగ్జీవన్‌రామ్ అధ్యక్షుడయ్యారు. 1977లో ఇందిరా గాంధీ నియంతృత్వ విధానంతో విభేదించి, 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' (కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ) అనే పార్టీని స్థాపించారు. తదుపరి దానిని జనతా పార్టీలో కలపారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా జనతా పార్టీ ప్రభుత్వంలో జగ్జీవన్‌రామ్ కేంద్ర రక్షణ శాఖా మంత్రిగా విధులు నిర్వర్తించారు. అప్పటి బంగ్లాదేశ్ యుద్ధంలో గెలుపొందే విధంగా కృషి చేశారు. 1986 జూలై 6వ తేదీన బాబూజీ భౌతికంగా మనల్ని వీడారు, యావత్తు భారతజాతి ఘనంగా నివాళుర్పించింది.

స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలైనప్పటికీ దళితుల బతుకుల్లో ఇప్పటికీ మార్పు రాలేదు. ఇప్పటికైనా దళిత నేతలు మనువాద అగ్రకుల పార్టీల నుంచి బయటకు వచ్చి స్వశక్తితో రాజ్యాధికారం వైపు ప్రయాణించాలి.

# ప్రపంచ శాంతి,సమ్మిళిత సుస్థిరాభివృద్ధి స్థాపనలో క్రీడలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అనాదిగా క్రీడలు మానవ సమాజంతో అవిభాజ్య సంబంధాన్ని కలిగి ఉంటాయి. నవజాత శిశువు నుంచి నూరేళ్ల వయోవృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడను ఇష్టపడతారు. క్రీడలు మానవ హక్కు అని, క్రీడల ప్రయోజనాలు అమూల్యమని తెలుసు కోవాలి. అత్యంత చవకైన మానవ క్రియగా గుర్తించబడిన క్రీడలతో శారీరక వ్యాయామంతో ఆరోగ్యం, మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, మానవ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు, శాంతి నెలకొనడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయని మనకు తెలుసు.

సమ్మిళిత సమాజం, శాంతి స్థాపనకు క్రీడలు:

శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపకరించే క్రీడల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2013లో తీసుకున్న తీర్మాణం ప్రకారం ప్రతి ఏట 06 ఏప్రిల్‌న "ఇంటర్నేషనల్ డే ఆఫ్ స్పోర్ట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ పీస్ (అంతర్జాతీయ క్రీడలతో అభివృద్ధి, శాంతి స్థాపన దినం)" పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థానిక సంస్థలతో పాటు ఎన్‌జిఓలు, పౌర సమాజం, క్రీడా సంస్థలు, ప్రభుత్వ విభాగాలు క్రీడలకు అధిక ప్రాధాన్యాలను ఇస్తూ పౌర సమాజ అభివృద్ధి సాధిస్తేనే శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి క్రీడలను మాధ్యమంగా తీసుకోవాలి. క్రీడలపై పెట్టే పెట్టుబడులు మానవ శారీరక, మానసిక వికాసానికి అని నమ్మాలి. ఈ ఏడాది నినాదంగా "సమ్మిళిత సమాజం, శాంతి స్థాపనకు క్రీడలు" అనే అంశాన్ని ఐరాస తీసుకున్నది.

ఆరోగ్యకర జీవనశైలికి వ్యాయామ క్రీడలు:

ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం శారీరక శ్రమకు చోటు ఇవ్వాలి. వాకింగ్, సైక్లింగ్, ట్రెక్కింగ్, జాగింగ్, అవుట్‌డోర్ క్రీడలు, యోగా, ప్రాణాయామం, స్విమ్మింగ్, డ్యాన్సింగ్, తోటల నిర్వహణ, స్క్వాట్స్, ఏరోబిక్ వ్యాయామాలను లాంటి క్రీడలకు తప్పనిసరిగా వారానికి 150 – 300 నిమిషాల సమయం కేటాయించాలి.

బహుళ ప్రజాధరణ పొందిన వ్యాయామంగా వాకింగ్ లేదా నడక:

నడక అనేది వ్యాయామాల్లో అత్యంత సులభమైన వ్యాయామం. నడకకు ఎలాంటి క్రీడా ఉపకరణాలు అవసరం లేదు. రోజులో ఏ సమయంలోనైన వాకింగ్ చేయవచ్చు. మన అవసరాన్ని, శక్తిని బట్టి నడక వేగాన్ని పెంచవచ్చు. వృద్ధులు ఎంచుకునే వ్యాయామ క్రీడల్లో నడక ప్రధానమైంది. ప్రతి రోజు లేదా వారానికి కనీసం 5 రోజులు నడక తప్పనిసరి చేయాలి.

ప్రతి రోజు కనీసం 20–30 నిమిషాలు లేదా వారానికి 150 నుంచి 300 నిమిషాలు నడవాలి. వయస్సు , ఆరోగ్య స్థితులను బట్టి నడక అడుగులు ప్రతి రోజు సగటున 5,000 – 10,000 వరకు ఉండేలా చూసుకోవాలి. ప్రతి కిమీకు 1200 – 1300 అడుగులు పడేలా వాకింగ్ చేయాలి. నిత్యం క్రమం తప్పకుండా ఉదయం లేదా మధ్యాహ్న సమయాల్లో నడవడం శారీరక మానసిక ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని తెలుసు కోవాలి.

వాకింగ్ వ్యాయామ ప్రధాన ప్రయోజనాలు:

నడక వ్యాయామంతో రోజంతా ఉత్సాహం, శారీరక ఉత్తేజం కలుగుతాయి. వాకింగ్‌తో గుండె జబ్బులు, స్ట్రోక్, మధుమేహం (డయాబెటిస్), బిపీ, కొలెస్టరాల్, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాలు తగ్గుతాయి. శరీరంలో హార్మోన్స్ ఉత్పత్తి పెరుగుతుంది. మానసిక ఒత్తిడి, నిరాశ తగ్గుతూ మనసు కుదుటపడుతుంది. నడకతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చిత్త వైకల్యం, నిద్రలేమి సమస్యలు తగ్గుతాయి. మానసిక, భావోద్వేగ ఆరోగ్యం కుదుట పడుతుంది. కేలరీలా ఖర్చు కావడంతో శరీర బరువు లేదా స్థూలకాయం, ఆకలి అదుపు చేయబడుతుంది. రోగనిరోధకశక్తి, రక్తప్రసరణ, ఇన్సులిన్ నియంత్రణ, ఆయుష్షు, పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కీళ్ల స్థిరత్వం, కదలికల ఆరోగ్యం పెరుగుతుంది. కండరాలు, ఎముకలు బలపడతాయి. అల్జీమర్స్ వ్యాధి ప్రమాద తీవ్రత తగ్గుతుంది. వృత్తిలో దృష్టి, ఏకాగ్రత పెరగడానికి వాకింగ్ ఉపకరిస్తుంది. వాకింగ్ మూలంగా ప్రమాదాలు లేదా గాయ పడడం అతి తక్కువ. ఉదయం వాకింగ్ చేసే వారికి సూర్యుడి తొలి కిరాణాలు శరీరం మీద పడడంతో విటమిన్ డి సమృద్ధిగా దొరుకుతుంది. వయస్సును బట్టి యువత వేగంగా వాకింగ్ చేయడం మంచి వ్యాయామంగా పేర్కొనబడింది.

క్రీడలను ఆడుతూ, నిత్య దినచర్యలో సమయాన్ని కేటాయిస్తూ, శారీరక వ్యాయామం చేస్తూ ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యాలను నియంత్రించుకోవాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో, మన వ్యాయామం మన నిత్య క్రియగా జీవితాంతం కొనసాగించాలి. ఆరోగ్యకర పౌరసమాజం క్రీడలతో సమగ్రాభివృద్ధికి, శాంతియుత సహజీవనానికి బాటలు వేసుకోవాలి కోరుకుందాం.

# భారత ఫెడరలిజానికి అంతిమ ఘటియలు

గత పదేళ్లుగా 2014 నుంచి 2024 వరకు భారత ఫెడరల్ వ్యవస్థ (సమాఖ్య విధానం)పై దాడులు జరుగుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించటం, గవర్నర్లను రాష్ట్ర ప్రభుత్వాలపై ఉసిగొల్పడం, రాష్ట్రాలలో తమకు నచ్చని పార్టీలు అధికారంలో వున్న చోట, ఆ పార్టీలను చీల్చటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రయత్నించటం మొదలగు చర్యలన్నీ ఫెడరలిజంపై దాడులుగానే భావించాలి. మార్చి 31న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు తీసుకున్న నిర్ణయాలను జస్టిస్ నాగరత్న తన ప్రసంగంలో ప్రస్తావించారు. అదే ప్రసంగంలో పెద్ద నోట్ల రద్దుపై ఏ స్థాయిలో సంప్రదింపులు జరగలేదని, పెద్ద నోట్ల రద్దు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించాయన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని ధ్రువపరుస్తున్నాయి. భారతదేశానికి గల భిన్నత్వం దృష్ట్యా ఫెడరల్ రాజ్యాంగం అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. రాజ్యాంగంలో ఫెడరల్ అనే పదం ప్రత్యక్షంగా ఉ పయోగించకపోయినప్పటికి, రాజ్యాంగంలోని ఒకటవ నిబంధనలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే వాక్యాన్ని ఉపయోగించారు. అనగా కేంద్రం, రాష్ట్రాలు రెండూ బలంగా వుండాలని భావించారు. ప్రఖ్యాత రాజనీతి శాస్త్రవేత్త ఎ.వి. డైసీ ఫెడరలిజానికి నాలుగు లక్షణాలు ప్రతిపాదించాడు. అవి కేంద్ర–రాష్ట్రాల మధ్య అధికార విభజన, లిఖిత రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ద్విసభా విధానం. ఈ నాలుగు లక్షణాలు భారత రాజ్యాంగంలో వున్నాయి. రాజ్యాంగం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. కేంద్ర జాబితాలో 97 అంశాలు, రాష్ట్ర జాబితాలో 66 అంశాలు, ఉ మ్మడి జాబితాలో 47 అంశాలు వుంచారు. సాధారణ సమయాలలో భారత రాజ్యాంగం ఫెడరల్ రాజ్యాంగంగా వుంటుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నాడు. గత పదేళ్లుగా రాష్ట్రాల హక్కులు, ఆర్థిక వనరులపై తీవ్రమైన దాడి జరుగుతున్నది. రాష్ట్రాలతో సంప్రదించకుండానే చేపట్టిన పెద్ద నోట్ల రద్దు చర్య వలన ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. వేలాది చిన్న పరిశ్రమలు మూతబడటమేకాక, లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి కోల్పోయారు. రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన జి.యస్.టి వలన రాష్ట్రాలు ఆర్థిక వనరులు నష్టపోయాయి. రాష్ట్రాలు సుమారు రూ. 3 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ. 30 వేల కోట్లు జి.యస్.టి వలన నష్టపోయాయని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 వ్యవసాయ చట్టాలు రాజ్యాంగానికి, సమాఖ్యకు పూర్తి విరుద్ధం. వ్యవసాయం రాష్ట్ర జాబితాలో ఉండగా, కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించకుండానే పార్లమెంట్‌లో వ్యవసాయ చట్టాలు చేసింది. వీటికి వ్యతిరేకంగా లక్షలాది మంది రైతులు 400 రోజులపాటు ఢిల్లీలో ఆందోళన చేశారు. సుమారు 700 మందికి పైగా రైతులు ఈ ఆందోళన సందర్భంగా మరణించారు. చివరకు మోడీ ప్రభుత్వం రైతు ఉద్యమానికి తల వంచి చట్టాలను ఉ పసంహరించుకోక తప్పలేదు. 2020లో కేంద్రం ఆమోదించిన నూతన 'జాతీయ విద్యావిధానం–2020' కూడా ఫెడరలిజానికి విరుద్ధమే. విద్య ఉమ్మడి జాబితాలో వుండగా, కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించకుండానే 'ఎన్ఇపి–2020' ప్రకటించింది. కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలు ఎన్ఇపి–2020 అమలు జరపమని స్పష్టంగా ప్రకటించాయి. ఆర్థిక వనరుల పంపిణీకి 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటామని కేంద్రం ప్రకటించడం కూడా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు భావిస్తున్నారు. గవర్నర్లు కేంద్ర–రాష్ట్రాల మధ్య సంధానకర్తలుగా వ్యవహరించాలని రాజ్యాంగం భావించింది. కానీ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నియమించిన గవర్నర్లు బిజెపి యేతర పార్టీల పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతూ, కేంద్ర ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్ మొదలగు రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహార శైలి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నది. కేరళ శాసనసభ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపితే, రాష్ట్రపతి కూడా ఆమోదించకపోవటంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కేరళ, తమిళనాడు అసెంబ్లీ సమావేశాలలో గవర్నర్లు తమ ప్రసంగాన్ని చదవకుండానే పోడియం దిగిపోవటం తీవ్ర అభ్యంతరకరమైన విషయం. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సిఫార్సు చేసిన ఒక మంత్రి చేత ప్రమాణ స్వీకారం చేయించటానికి గవర్నర్ అంగీకరించలేదు. సుప్రీంకోర్టు ఆదేశించిన తరువాత ప్రమాణ స్వీకారం చేయించారు. మహారాష్ట్రలో శివసేన పార్టీ చీలినప్పుడు, గవర్నర్ చీలిక వర్గంవైపు పక్షపాత ధోరణి ప్రదర్శించి సహాయం చేశారు. గవర్నర్ల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టటం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. 'ఒకే దేశం–ఒకే ఎన్నికలు' పేరుతో 2029 నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం భావిస్తున్నది. దీని కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వంలో నియమించిన కమిటీ ఇటీవల 18 వేల పేజీల నివేదికను రాష్ట్రపతికి సమర్పించింది. ఈ కమిటీ 2029 నాటికి రాజ్యాంగంలోని 5 ఆర్టికల్స్‌ను సవరించి జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని, 47 రాజకీయ పార్టీలలో 32 పార్టీలు జమిలి ఎన్నికలకు అనుకూలంగా వున్నాయని తెలిపి, సిఫార్సు చేసింది. జమిలి ఎన్నికలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, బహు పార్టీ విధానం వున్న భారతదేశంలో సాధ్యమయ్యే విషయం కాదు. జమిలి ఎన్నికలు సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధం. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో ఇతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో వుండటం సహించలేకపోతున్నది. అన్ని రాష్ట్రాలలో తమ బిజెపి ప్రభుత్వాలు గాని, తమకు అనుకూలమైన ప్రభుత్వాలు గాని (ఆంధ్రప్రదేశ్‌లో లాగా) వుండాలని భావిస్తున్నది. ఇతర పార్టీల నాయకులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టడానికి కేంద్ర సంస్థలను వినియోగిస్తున్నది. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్.ఐ.ఏ, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ మొదలగు సంస్థలను ఉసిగొల్పి తమ దారిలోకి తెచ్చుకోవాలని ప్రయత్నించటం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకం. ఇప్పటికే బహుజన సమాజ్ పార్టీ నాయకురాలు మాయావతిపై అనేక కేసులు పెట్టారు. అఖిలేష్ యాదవ్‌ను ఇరికించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి జైలులో పెట్టటం దీనికి పరాకాష్టగా భావించవచ్చు. బిజెపికి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఏర్పడటం, దానిలో కేజ్రీవాల్ క్రియాశీల పాత్ర పోషించటమే ప్రధాన కారణం. ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలను పూర్తిగా తనకు అనుకూలంగా మార్చుకున్నది. ఫెడరల్ విధానంలో భిన్నమైన రాజకీయ పార్టీలు గెలుపొందటం, అధికారంలో ఉండటం చాలా సహజమైన విషయాలు. కాని బిజెపికి తనకు వ్యతిరేకంగా ఉండే భిన్నమైన రాజకీయ పార్టీలు అధికారంలో ఉండటం నచ్చటం లేదు. ఇది ఫెడరల్ విధానానికి పూర్తి విరుద్ధం. భారత సమాఖ్యలో భాగమైన ఆంధ్రప్రదేశ్ హక్కులు 2014 తరువాత పూర్తిగా కాలరాయబడ్డాయి. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ప్రత్యేక హోదా ఇవ్వలేదు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన ప్రధాన హామీలు వేటినీ అమలు చేయలేదు. కడపలో ఉక్కు కర్మాగారం, రామయపట్నం ఓడరేవు, విశాఖలో రైల్వేజోన్, గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ, జాతీయ విద్యాసంస్థలు అన్నింటిలో కేంద్రం ఆంధ్రులకు అన్యాయం చేసింది. రాజధాని విషయంలో కూడా బిజెపి వంచించింది. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు పూనుకున్నది. ఆంధ్రుల హక్కులను కాపాడటంలో తెలుగుదేశం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి. మూడు పార్టీలూ మోడీ ప్రభుత్వం పై ఒత్తిడికి ప్రయత్నించకపోగా అంటకాగుతున్నాయి. భిన్నత్వం కలిగిన భారతదేశంలో ఫెడరల్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తేనే జాతీయ సమైక్యత కొనసాగుతుంది. లేనట్లయితే వేర్పాటువాద ధోరణలు ప్రారంభమౌతాయి. గతంలో పంజాబ్, అస్సాం మొదలగు రాష్ట్రాలలో వేర్పాటువాద ధోరణులు విచ్ఛిన్నకర ఉ ద్యమాలకు దారితీశాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థపై చేస్తున్న దాడులను రాష్ట్రాలు సమైక్యంగా ఎదుర్కోవాలి. బిజెపి ఆలోచనా విధానం కేంద్రం బలంగా వుండే 'ఏక కేంద్ర' విధానాన్ని తీసుకురావటమే. దీనిని రాజకీయ పార్టీలు, రాష్ట్రాలు, ప్రజాస్వామ్యవాదులు, పౌరసమాజం సమైక్యంగా ఎదుర్కోవాలి.

# ప్రవాస భారతీయులపై ప్రేమ లేని ప్రభుత్వాలు

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్ళలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడు తున్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణి స్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావ రణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఓమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60),



బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. ప్రవాసీ భారతీయ బీమా యోజన అనే రూ. 10 లక్షల ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని చేర్చాలని, బీమా సౌకర్యం అందరికీ ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలని, విదేశీ మారకద్రవ్యం పంపేవారికి బంగ్లాదేశ్ ప్రభుత్వం రెండున్నర శాతం ప్రోత్సాహకం ఇస్తున్నట్లే భారత ప్రభుత్వం కూడా ఈదిశగా ఆలోచించాలని, గల్ఫ్‌లోని భారతీయ వలస కార్మికులకు బీమా, పెన్షన్‌తో కూడిన సమగ్ర సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలని, వాపస్ వచ్చిన వలసదారుల కోసం పునరేకీకరణ, పునరావాసం పథకాన్ని రూపొందించాలని, ఎమిగ్రేషన్ యాక్టు 1983 ని ఆధునికీకరించాలని, ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలను క్రమం తప్పకుండా సమీక్షించడానికి గల్ఫ్ దేశాలతో సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయాలని, విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే వారందరికీ ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (ప్రీ–డిపార్చర్ ఓరియంటేషన్ మరియు ట్రైనింగ్ – పీడీఓటి ని నిర్బంధంగా అమలు చేయాలని, భారత దేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలని, అలాగే విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని, భారత దేశంలో చదువుకుంటున్న గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఆయా విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోటా అమలు చేయాలని, ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కార్మికులు, గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో ఉన్న వారిని లబ్ధిదారులుగా పరిగణించాలని, రేషన్ కార్డు లేదనే సాకుతో సంక్షేమ పథకాలకు వారిని దూరం చేయొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# జన జాతర బహిరంగ సభకు వేలాదిగా తరలి రండి

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 5 (వు ద యం ప్రతినిధి) నేడు తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి వేలాదిగా నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే అసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ యాదవ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు ఇందిరా శోభన్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,, న్తో కలిసి మాట్లాడారు బహిరంగ స బహిరంగ సభకు కాంగ్రెస్ అధినేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు తెలిపారు మోడీకి హటావో దేశ్ కి బచావో నినాదంతో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రానున్నదని ధీమా వ్యక్తం చేశారు పది సంవత్సరాల బీ ఆర్ యస్ రాష్ట్రాన్ని అప్పలపాలు చేసిందని,, బిజెపి టీఆర్ఎస్ దొందు దొందేనని అన్నారు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ బాలు నాయక్, వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,, హరికిషన్ నాయక్, రామస్వామి, పోలే రాజు, మీసాల అంజయ్య తో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు

# నియోజక వర్గ రైతులను మోసం చేసిన చరిత్ర మాజీ మంత్రి కొప్పులదే

-దొంగ దీక్షలతో రైతులను నమ్మించలేరు
-నియోజక వర్గంలో శాశ్వత ప్రాతిపదికన తాగు సాగు నీరు
-తుక్కుగూడ సభను సమన్వయంతో విజయవంతం చేయాలి



ధర్మపురి,ఏప్రిల్ 05(వుదయం విలేఖరి): దొంగ దీక్షలతో రైతులను మోసం చేసిన చరిత్ర బీ ఆర్ ఎస్ పార్టీ దేనని, అధికారం లో ఉన్నప్పుడు రైతులను ఆదుకోని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
31 గంటల దీక్ష పేరుతో దొంగ దీక్షలు చేస్తున్నారని, నియోజక వర్గ నీటిని రైతుల అవసరాల కోసం ఇవ్వకుండా మాజీ సీఎం నియోజక వర్గానికి తరలించారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ విమర్శించారు. శుక్రవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ శనివారం హైదారాబాద్ తుక్కు గూడ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సభను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. బీ ఆర్ ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందనీ దుయ్యబట్టారు. ఇప్పుడు దొంగ దీక్షలతో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని రైతులు బీ ఆర్ ఎస్ ను నమ్మే స్థితిలో లేరని అన్నారు. తాను ఎమ్మెల్యే ఉన్న పదవి కాలంలోపే ధర్మపురిలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి ధర్మపురినీ సస్యశ్యామలం చేస్తానని అన్నారు. వర్షపాతం తక్కువగా నమోదు కావడం తో ఎస్సారెస్పీ, ఎల్లంపెల్లి లో నీటిమట్టం తక్కువగా ఉండటం వల్ల రైతులకు సాగు నీరు అందించే విషయంలోకొంతసమస్యలుఏర్పడుతున్నాయని,గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిదులు ధర్మపురి కి శాశ్వత మంచి నీటి పరిష్కారం చూపించలేదనీ అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపెల్లి లో 31 గంటల దీక్ష ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం లింక్ 2 పేరుతో మన ప్రాంత నీళ్లను సిరిసిల్ల సిద్దిపేట కు తరలిస్తున్న మంత్రి హోదాలో కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదనీ వాపోయారు. 2016 లో మొదలు పెట్టిన రోల్లవాగు ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తి కాలేదనీ,అక్కపెల్లి చెరువు రి డిజైనింగ్ పేరు చెప్పి పాలాభిషేకాలు చేయించుకోవడం వారికే చెల్లిందని విమర్శించారు. 31 గంటల దీక్ష చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి రైతాంగం గురించి,వారికి సాగు నీరందించే విషయం గురించి 31 నిమిషాలపాటైన ఎప్పుడైనా ఎక్కడైన ఆలోచించారా అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే ఉన్న పదవి కాలంలోపే ధర్మపురిలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి ధర్మపురినీ సస్యశ్యామలం చేస్తాననీ లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు కూడా అడగననీ అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ప్ర జా ప్ర తి ని ధు లు నియోజకవర్గంలో ఉన్న లిఫ్ట్ ల మెయింటెనెన్స్ గురించి ఏ రోజున ఆలోచించలేదనీ. ధర్మపురి కి తలాపున గోదావరి ఉన్న ఇక్కడి ప్రాంత ప్రజలు త్రాగు నీటి కోసం డబ్బా పైన ఆధారపడాల్సి వస్తుంది. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని చెప్పిన మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఎంత మంది రైతుల అకౌంట్లో డబ్బుకు జమ చేశారనీ ప్రశ్నించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రాంత నీటి సమస్యలను తాత్కలికంగా పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ వద్ద 1.80 లక్షల రూపాయలు ఉంచడం జరిగిందనీ,వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మంత్రి హోదాలో కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదనీ దుయ్య బట్టారు. 10 సంవత్సరకాలంలో ఎంత మంది రైతు కుటుంబాలను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారో చెప్పాలి. రానున్న వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లండి వెంటనే అట్టి సమస్యలను పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందించక రైతులను మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ నాయకులతో ఎంత టచ్ లో ఉన్నారో వారి ఫోన్ చెక్ చేస్తే తెలుస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఘనపట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, మండల యూత్ అధ్యక్షుడు, రాందేనీ మొగిలి,అసెట్టి శ్రీనివాస్, నియోజవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ తడవైన శ్రీకాంత్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెబుదాం....

## మాజీ మంత్రి హరీష్ రావు



పాపన్నపేట, ,ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ రైతులను నమ్మించి ముంచుతుందని, ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి , ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొనగా, మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ వరి ధాన్యం కు బోనస్ ఇవ్వని కాంగ్రెస్ ను నిలదీయాలనీ పిలుపునిచ్చారు. మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను డోఖా చేసిందన్నారు.
డిసెంబర్ 9నాడు రెండు లక్షల ఋణమాఫీ చేస్తామనీ, ఎకరాకు 15వేల రైతు భరోసా, ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీ లు, మహా లక్ష్మీ ద్వారా 2500 , కల్యాణలక్ష్మీ పథకం తో పాటు తులం బంగారం ఇస్తామని 420 హామీలు ఇచ్చి మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆయన ధ్వజమెత్తారు, కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని, కాంగ్రెస్ వాళ్లు రైతులను చిన్న చూపు చూస్తున్నారన్నారు.. మోటార్లు కాలిపోతున్నాయని, ట్రాన్స్ఫార్మర్స్ పేలి పోతున్నాయని, పొలాలు ఎండి పోతున్నాయన్నారు..రేవంత్ రెడ్డి కరెంట్ పోతా లేదు అంటున్నాడని.మీ ముందే కరెంటు పోయింది అంటూ ధ్వజమెత్తారు.మొన్న ఎన్నికల్లో ఆశపడి మోసపోయాం..6 గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద వ్రాసి మాట తప్పిన కాంగ్రెస్ ను బొంద పెట్టాలని హరీష్ రావు అన్నారు. చివరికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను తీసుకొచ్చి గ్యారంటీలు ప్రకటించి, అసెంబ్లీలో చట్టబద్ధత తెస్తామని మోసం చేశారన్నారు.., మొన్న రెగోడ్ మండలంలో రైతులకు బాంక్ అధికారులు నోటీసులు ఇచ్చారని, రైతులు రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తారని చెప్పితే మాకు సంబంధం లేదని ఇబ్బందులు పెడుతున్నారన్నారులి వడ్లకు బోనస్ ఇవ్వని కాంగ్రెస్ ను నిలదీయాలనీ రైతులకు సూచించారు.
టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మాట చెబితే నీళ్లు విడుదల చేసే వారం అన్నారు. చెక్డ్యాం లు నిర్మించుకొని ఘనపురం నుండి నీళ్లను విడుదల చేసుకున్నా మనీ గుర్తు చేశారు. ఏడుపాయల అభివృద్ధికి కేసీఆర్ మంజూరు చేసిన 100 కోట్లు రద్దు చేసిన కాంగ్రెస్ కు పతనం ఖాయమన్నారు..మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాల, రింగురోడ్డు కు నిధులు, రామయంపేటకు రెవెన్యూ డివిజన్, సంగమేశ్వర ప్రాజెక్టు ద్వారా ఇక్కడికి నీళ్లు విడదల కోసం నాడు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు వెంకట్రామారెడ్డి మంచి వ్యక్తి...మనసున్న వ్యక్తి అని ఆయనను గెలిపించాలని హరీష్ రావు కోరారు. వెంకటరామిరెడ్డి గుణం తో పాటు ధనం ఉన్న వ్యక్తి అని 100 కోట్ల ట్రస్టు ఏర్పాటు చేసి అందరికి ఉపయోగ కర పనులు చేస్తారని వెల్లడించారు.
దుబ్బాక ప్రజలు రఘునందన్ ను బండ కేసి కొట్టారన్నారు,బీజేపీ మనకు ఒక్క మంచి పని చేసిందాఅని, నల్ల ధనం తెచ్చి పేదలకు పంచుతా మని మోసం చేశారన్నారు.
అనంతరం టిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి
వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ.
ప్రజా సేవకోసమే ఎంపీ అభ్యర్థి గా బరిలో నిలిచానని, ఆశీర్వదించి అక్కున చేర్చుకోవలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. జిల్లా లో డ్వామా పీడీ గా, జాయింట్ కలెక్టర్ గా, కలెక్టర్ గా మీతో కలిసి పనిచేశానని గుర్తు చేశారు...ఉమ్మడి రాష్ట్రంలో ఎవరికి దక్కని అవకాశం నాకు దక్కిందని, చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ల వద్ద పనిచేసిన అనుభవం ఉందన్నారు.. కలెక్టర్ గా ఈ గడ్డ నాకు ఎంతో ఖ్యాతి ఇచ్చిందని, ప్రజా సేవలో కూడా అవకాశం ఇవ్వాలన్నారు..ఎంపీ గా గెలిస్తే పరిపాలనా అనుభవం తో పరిశ్రమల ఏర్పాటు కు, విద్యాసంస్థల ఏర్పాటు కు, కేంద్ర నిధులు తీసుకు వస్తానన్నారు.
సమస్యల పరిష్కారం కోసం 100 కోట్ల తో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తానని, 7 నియోజకవర్గ కేంద్రాలలో నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ , ఉపాధి శిక్షణ కార్యక్రమాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.
మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కి భయ పడేది లేదన్నారు. ఎన్ని కేసులైనా ఎదుర్కొంటామని పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని వెల్లడించారు. మాట తప్పిన కాంగ్రెస్, బీజేపీ లను ఓడించాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విలువ తెలిసి రాలేదన్నారు.కేసీఆర్ మాట మీద నిలబడే వ్యక్తి అని అన్నారు. వెంకట్రామిరెడ్డి ని గెలిపించి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందాంఅని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాస్ యాదవ్, నాగేష్ ముదిరాజ్, జిల్లా నాయకులు సోములు, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సార్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్నాథం మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్ వెంకట రాములు శ్రీనాథ్ అనురాధ బాబా గౌడ్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ కుమార్



ధర్మపురి ఏప్రిల్ 05(వుదయం విలేకరి): ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూస్వాతంత్ర్యసమరయోధుడుసామాజిక కార్యకర్త బాబు జగ్జీవన్ రామ్ 1937లో బీహార్ శాసనసభకు ఎంపికై ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని తెలిపారు. భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని అలాగే సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా, రక్షణ, వ్యవసా యం,నీటిపారుదల,
రైల్వే వంటి విభిన్న శాఖలను ఎంతో సమర్త వంతంగా నిర్వహించారని అన్నారు. దళిత వర్గాల అభ్యున్న తికి కృషి చేసిన మహనీయుడు జగ్జివన్ రామ్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంటులో బిల్లు ఆమోదంలో వారి కుమార్తె మీరా కుమారి ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు వారిని స్పూర్తిగా తీసుకొని వారి బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు పంపిణీ

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ ఏప్రిల్ 5(వు ద యం ప్రతినిధి) మండల కేంద్రంతో లింగారెడ్డి పల్లి గ్రామంలో రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం ఖర్జూర పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన ముస్లింలతో కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు గావించారు అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు సోదర భావంతో మెలిగేందుకు రంజాన్ పండుగ సూచిస్తుందని పేర్కొన్నారు అనంతరం మండల కేంద్రంలో ముస్లింల కబరస్తాన్ కు ప్రహరీ గోడ నిర్మాణానికి సంపూర్ణంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి రషీద్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి లకు శాలువాలతో సన్మానించారు మైనార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# కులమతాలకు ప్రతీక ఇఫ్తార్ విందు...

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి బ్రదర్స్



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గంగంపేట కు చెందిన మాజీ కౌన్సిలర్ సోగ్రాబి స్వగృహంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఇట్టి ఇఫ్తార్ విందుకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది అన్నారు ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారన్నారు ముస్లిం మైనారిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొయినిపల్లి సత్యంరావు కరుణాకర్ నాయకులు అడేపు మదు వసీం ధనుంజయ్ రుద్ర శ్రీనివాస్ పశుల కృష్ణప్రసాద్ నెమురి భూమయ్య మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీయొద్దిన్ డాక్టర్ అనూప్ రావు డాక్టర్ స్వీటి అనూప్ ప్రెస్ అధ్యక్షులు ముఖ్య చంద్రశేఖర్ పాత్రికేయులు రాజేందర్ మల్లికార్జున్ సాజిత్ అలీ మొబిన్ రంగారావు సాయి రాజేందర్ రాజు గణేష్ శ్రీనివాస్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పట్టణ ఇన్చార్జి గా నరేష్ చంద్ జైన్




లక్షెట్టిపేటఏప్రిల్ 5( వుదయం లేఖరి ):- మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణ బిజెపి పార్టీ ఇన్చార్జి గా నరేష్ జైన్,లక్షెట్టిపేట బిజెపి పార్టీ మండల ఇన్చార్జి గా కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. వీరిని లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడు హరి గోపాల్ రావు,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మండల అధ్యక్షుడు బొప్పు కిషన్,శివ కుమార్,బిజెపి పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలిపారు.

# మోటకొండుర్ తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి / మోటకొండుర్ : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : శుక్రవారం నాడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తహసిల్దార్ శాంతిలాల్ హెల్త్ ఇష్యూస్ కారణంగా పక్కన కూర్చుని జయంతి వేడుకలను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అరోపణలు అర్థ రహితం.

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ బ్లాక్ దంద వ్యాపారి.
ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పై ఆరోపణలు తగవు...



అచ్చంపేట2024 ఏప్రిల్05 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...అచ్చంపేటలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ బ్లాక్ దందా వ్యాపారి అని ప్రజలు అందుకే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని
ఎమ్మెల్యే వంశీ కృష్ణ మచ్చ లెని నాయకుడని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుందా మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక విధానాలకు సపోర్ట్ చేయడని ఉద్దేశ పూర్వకంగా నే రాజకీయ దురుద్దేశం తో ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తె తగదు అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రజలకూ చేయాల్సిన మంచి పనుల పై ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ నిరాదరణ ఆరోపణలు చేయడం సరైందని కాదని అన్నారు. గత ప్రభుత్వం లో అచ్చంపేట లో అనేక రకాలుగ దోపిడీ జరిగిందని,మాజీ ఎమ్మెల్యే గువ్వల అవినీతి, అక్రమాల కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారాని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసం రాజకీయ దురుద్దేశం తో ఇష్టను సారంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. ఏన్ని జిమ్మిక్కులు వేసిన పార్ల మెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఎస్సీ కాలనీలో వెల్త్ క్యాంప్

**- 28 మందికి పరీక్షలు.**
**- సబ్ యూనిట్ ఆఫీసర్ నంద.**



ఖానాపురం ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి: మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలోని హెల్త్ క్యాంపును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపును గ్రామంలో నిర్వహించినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ నంద తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసినట్లు సబ్ యూనిట్ అధికారి తెలుపుతూ కాలనీలోని ఒకరికి మలేరియా పాజిటివ్ ఉందని తెలుపుతూ కాలనీలోని ప్రజలు భయాందోళనలు చెందవలసిన అవసరం లేదని తెలుపుతూ కాలనీలోని హెల్త్ క్యాంప్ను ప్రాథమిక వైద్య అధికారిని సలహా సూచన మేరకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత ఆధ్వర్యంలో సిబ్బందిచే కాలనీలో తిమోఫాస్ మందును సైడ్ కాలువలలో స్ప్రే చేయించినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ తెలిపారు. 28 మందికి మలేరియా రక్తపూతల పరీక్షలు చేయడం జరిగిందని మిగిలిన వారికి మందులను ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గొడిశాల భాస్కర్, జ్యోతి, ఆశా కార్యకర్తలు భవాని,జ్యోతి, లలిత, భారతమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికే స్ఫూర్తిదాయకం

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



రాయపర్తి ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మణీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, దళిత రత్న అయిత మల్లేష్ బాబు జగ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతియోద్యమంలో పాల్గొన్న బాబుజీ రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సేవలందించారని స్వాతంత్ర్యంనంతరం తొలి ప్రధానమంత్రి జవలాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబుజీ రెండు దపాలుగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలందించారని మంత్రి తెలిపారు .దేశవ్యాప్తంగా కరువు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారని ,రైల్వే జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబుజీ తనదైన ముద్ర వేసుకొని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు బాబుజీ పోరాడారని దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డాడని మంత్రి పేర్కొన్నారు. బాబుజీ స్ఫూర్తితో ప్రజా పాలనలో కొనసాగిస్తున్నామన్నామని ఆయన ఆశయ సాధనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్రావు,నాయకులు మాచర్ల ప్రభాకర్, అయిత రామచందర్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, గబ్బెట బాబు మచ్చ సత్యం, అయిత కుమార్, కోతి వీరన్న సోడపు శ్రీనివాస్, గారె కర్ణాకర్, యూత్ నాయకులు కోతి కళ్యాణ్ పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో కారు పార్టీ కల తప్పిందా ఇక కనుమరుగేనా




జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): మహదేవపూర్ మండలంలో కారు పార్టీ కల తప్పిందా ఇక కనుమరుగవుతుందా అనే చర్చ సాగుతుంది అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు బిజీ బిజీగా ఉంటూ కారు పార్టీ సందడి కనిపించేది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కి మొగ్గు చూపడం లేదని గ్రహించిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ముందు చూపుతో కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై ప్రశ్నించినప్పుడు వారికి ప్రతి కౌంటర్ గా అధికార బిఆరెస్ పార్టీ నాయకులు పత్రిక ప్రకటనలతో దూకుడు పెంచేవారు అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు గెలుపొందారు ఇదిలా ఉంటే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉంటూ పలుమార్లు అధికార పార్టీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ మహాదేపూర్ మండలంలో కారు పార్టీ నాయకులు ప్రతిపక్ష హోదాలో ఉంటూ ఒకసారి కూడా నోరు మెదపకుండా చలనం లేని విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి మహాదేవపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీకి వెన్నెముకగా వ్యవహరించి 2018 సంవత్సరంలోని అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి చురుకుగా పనిచేసి భారీ పార్టీ సభ్యతలను నమోదు చేసినట్లు అదే కాక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తనదైన శైలిలో ఓటు బ్యాంకు గ్యాదర్ చేసిన ఆ తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మహాదేవపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ యువ నాయకునితో కలిసి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు టచ్ లోకి వెళ్లినట్టు తెలిసింది రానున్న కొద్ది రోజుల్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం ఇదిలా ఉంటే టిఆర్ఎస్ పార్టీకి చెందిన బలమైన నాయకుడు పార్టీ మారితే మహాదేవపూర్ లో కారు పార్టీ కనుమరుగవుతుందని చర్చ సాగుతుంది.

# శక్తి పీఠంలో ఈ నెల 9న ఉగాది పంచాంగ శ్రవణం

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 05( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం – శక్తి పీఠం ఆధ్వర్యములో ఈ నెల 9 మంగళవారము జరిగే శక్తి పీఠం ఉగాది ఉత్సవాల వేడుకలలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ తెలిపారు. పంచాంగ శ్రవణ కార్యక్రమము తదనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో ధార్మిక , ఆధ్యాత్మిక , సామాజిక , సేవా విభాగములలో విశిష్ఠ సేవలందించిన ప్రముఖులకు శక్తి పీఠం ఆధ్వర్యములో ఉగాది పర్వదినమున ఉగాది పురస్కారములను ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం 6 గంటలకు పంచాంగ శ్రవణం ,7 గంటలకు సభా కార్యక్రమం ఉగాది పురస్కారాల ప్రధానం, రాత్రి 9 గంటలకు పచ్చడి ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శక్తి పీఠం ఉగాది ఉత్సవాలకు సకుటుంబ , సపరివార , బంధుమిత్ర సమేతంగా విచ్చేసి ,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వామీజీ శాంతానంద

# వైయస్సార్ సిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



అనంతపురం, ఏప్రిల్ 5 : ( వుదయం ప్రతినిధి ) భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని నగరంలోని జిల్లా వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు ... 1908 ఏప్రిల్ 5 బీహార్లో ని షహబార్ జిల్లాలో ఆయన జన్మించారని, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం ఎంతో కృషి చేశాడని, సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల ను రూపకల్పన చేసి ప్రభుత్వ ఉద్యోగాలు, శాసనసభలో రిజర్వుడు స్థానాలు కేటాయించాలని పోరాటాలు చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైయస్సార్సీపి బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ రమేష్ గౌడ్, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. మహనీయుల ఆశయాలను కొనసాగించాలి.

# నవోదయ లో సీట్ సాధించిన గిరిజన విద్యార్థి ..



అనంతగిరి, ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతి పరీక్ష ఫలితాలలో అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం ఆవాస గ్రామమైన అజ్మీర తండా కు చెందిన బానోత్ బాలాజీ సుశీల కుమారుడు భానోత్ పార్ధు సీటు సాధించాడు. శ్రీకృష్ణవేణి హై స్కూల్లో ఐదో తరగతి చదువుతున్నాడు. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఖమ్మం జిల్లా కూసుమంచి చరణ్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ కోచింగ్ తీసుకున్నాడు. ఇటీవల నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు రాయగా' ప్రకటించిన ఫలితాలలో సత్తా చాటి నల్లగొండ జిల్లా చలకుర్తి కళాశాలలో సీటు సంపాదించి గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పార్ధును ప్రత్యేకంగా అభినందించారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే... డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట2024 ఏప్రిల్05 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మహనీయుడికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..1946లో జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేసి మరీ ముఖ్యంగా 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారు. ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అని అన్నారు. భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977 లో కాంగ్రెస్ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరాడు. తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు (1977-79) తరువాత 1981లో భారత జాతీయ కాంగ్రెస్ (జె) ను స్థాపించాడు. అతని మరణం తరువాత, అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలి



లింగాలబీఏప్రిల్ 5బీఉదయం ప్రతినిధిబీ నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ అభ్యర్థి బారాస తరపున బరిలోకి దిగుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు డీకే మాదిగ శుక్రవారం ప్రెస్ నోట్ లో తెలిపారు. ప్రవీణ్ కుమార్ ని ఎన్నికల్లో గెలిపిస్తే ఆయన బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించి ముందుకు తీసుకువెళ్లి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడం జరుగుతుందని అన్నారు. అందుకని నాగర్ కర్నూల్ జిల్లా నియోజకవర్గ మేధావులు కవులు ప్రజాప్రతినిధులు గ్రహించి ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.

# సంచార జాతుల వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు**



గద్వాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు శుక్రవారం భీమ్ నగర్ ఏరియా నందు మహారాష్ట్ర, సాంగ్లీ వివిధ ప్రాంతాల నుండి బతుకు దెరువు కొరకు వచ్చిన సంచార జాతులు వారికి ఎండల గురించి తెలియజేస్తూ తరచూ నీటిని తాగాలని ఎండకు ఉండరాదని డిహైడ్రేషన్ వచ్చినచో లీటర్ నీటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్ నందు ఐదు స్పూన్ల ఓఆర్ఎస్ కలుపుకొని త్రాగాలని చిన్న పిల్లలను ఎండలకు తిప్పరాదని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తినచో ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూచించారు. జిల్లా అంతట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది సూపర్వైజర్లు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అందరూ కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి వాడే విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు సి హెచ్ ఓ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ , మక్సుద్, సీసీ వెంకటేష్, లెక్చరర్ కొండన్న పాల్గొని విజయవంతం చేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు అన్నారు శుక్రవారం మంథని నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – అట్టడుగు వర్గాల అభ్యున్నతి ,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు!



పరకాల, ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి ఉత్సవం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందపరచబడిన అంశాలని ముందుకు నడిపిస్తూ అణగారిన వర్గాల పక్షాన నిలబడిన సంఘసంస్కర్ణ కర్త అలుపెరుగని మహెూన్నతమైన వ్యక్తి అని హక్కులకోసం బిక్షం ఎత్తకండి పోరాడి సాధించుకోండి. అనే నినాదంతో వెనుకబడిన వర్గాలను ముందుకు నడిపించిన మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువకులు మాదిగ విద్యార్థి సంఘ నాయకులు బొచ్చు ప్రశాంత్ మాదిగ, ధైర్యం పెల్లి అజయ్ మాదిగ, ఒంటేరు వరుణ్, గోవింద శ్రీనివాస్, రాజు గోవింద రమేష్, గోవింద మనోహర్, కమలాకర్, రవీంద్ర ప్రకాష్ మాదిగలు పాల్గొన్నారు .

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి సమ్మయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వేడుకలను నిర్వహించారు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులు అర్పించారు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటు స్థలంలో దళిత సంఘ నాయకుడు లింగాల రామయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుని తలుచుకుంటూ ఈ భారత దేశంలో స్వతంత్ర ఉద్యమం తో పాటు బడుగు బలహీన వర్గాల ఆశయాల కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించి రైటర్ అయితే బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్లో పోరాటం చేసి ఫైటర్ గా నిలిచి హక్కులు సాధించే విషయంలో ఏనాడు వెనుకడుగు వేయకుండా దళిత బహుజన గిరిజన వర్గాల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ మహనీయునికి ఘనంగా సన్మానించుకుంటూ తను చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ జిల్లా మాజీ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది ఫరీద్ ఖాన్ దళిత సంఘం నాయకులు నల్లబూగ ధర్మయ్య. వేరుగు లక్ష్మణ్ మంథని రవితేజ,చింతకుంట్ల సదానందం. కొలుగురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ కమిటీ లను ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.ఎమ్. సంతోష్



గద్వాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎమ్. సంతోష్ సూచించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలో ఆయా గ్రామాల మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి తరగతి నుండి ముగ్గురు తల్లులతో (మహిళా సంఘం సభ్యులు) కమిటీలను ఏర్పాటు చేయాలని, ఇకపై పాఠశాలల్లో జరిగే సివిల్ వర్క్స్ పనులు కమిటీ తీర్మానం తోనే కొనసాగుతాయని తెలియజేశారు. ఏఏపి కమిటీలే పాఠశాల నిర్వహణను పర్యవేక్షిస్తాయన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్లు, త్రాగు నీరు, విద్యుత్తు, తాత్కాలిక మరమ్మత్తులకు తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ఆరంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులను పూర్తిచేయాలన్నారు. ఆ దిశగా అందుకు అవసరమైన ఎస్టిమేట్ లను తక్షణమే అందించాలని పంచాయత్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఏఏపి కమిటీలు సేవాభావంతో పని చేసి ఆయా గ్రామల్లోని పాఠశాలల్లో విద్యా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమము లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఆర్డిఓ నర్సింగ్ రావు, పంచాయతీరాజ్ ఈఈ విజయ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిరా, జిల్లా సెక్టోరల్ అధికారి హంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే లోక్ సభ ఎన్నికల పై కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం

- ఐటిబిపి బలగాల డిఐజి. సురేందర్ కత్రి
- జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): రాబోయే లోక్ సభ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో వినియోగించు కునేందుకు, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లడం జరుగుతుందని ఐ టి బి పి బలగాల డిఐజి సురేందర్ కత్రి, జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఎస్పీ ఛాంబర్ నందు జిల్లా లో రాబోయే లోక్ సభ ఎన్నికలను జిల్లా పోలీస్ అధికారులు, ఐ టి బి పి ఫోర్స్ అదికారులు సమన్వయం చేసుకుంటూ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా లో సమస్యాత్మక గ్రామాలలో ఎన్నికల సందర్భంగ అనుసరించాల్సిన విధివిధానాలు, రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టుల వద్ద నగదు , మధ్యం రవాణ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. జిల్లా లో కొనసాగుతున్న కేంద్ర బలగాల కవాతు, వాహనాలు తనిఖీలు, ఇంక జిల్లాకు వచ్చే కేంద్ర బలగాల కు అవసరమైన వసతులు కల్పించుటపై సమీక్షించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్,ఐ టి బి పి. కమాండెంట్ ఎస్. పి. జోషి, డిప్యూటీ కమాండెంట్ బి. ఎస్. రెడ్డి, డి ఎస్పీ సత్యనారాయణ, సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, అసిస్టెంట్ కమాండెంట్ వినోద్ కుమార్ లు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపి పూర్వ ప్రముఖుల సమావేశాన్ని విజయవంతం చేయండి!

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్




హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): ఈనెల 7న వరంగల్ పార్లమెంట్ పూర్వ ప్రముఖుల సమావేశం హనుమకొండ రాయపూర్ లోని జక్రియ గార్డెన్స్ లో నిర్వహించనున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ఆస్పరెంట్ బొడ్డు సునీతతో కలిసి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి టిక్కెట్ కేటాయించకుండా బయటి వారికి కేటాయించిన తరుణంలో ప్రజాభిప్రాయం కోసం ఈనెల 7న జక్రియ గార్డెన్స్ లో సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి వివిధ కుల సంఘాల నాయకులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొనదల్చిన వారు 9398905387, 6301891175 నెంబర్ల పై సంప్రదించాలని ఆయన కోరారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

- జిల్లాకలెక్టర్ భవేష్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): చిట్ట చివరి పేద కుటుంబం వరకు పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై డా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని చిట్ట చివరి పేద కుటుంబం వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరే విధంగా అధికారులు కృషి చేసినప్పుడే మహనీయుల ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా"బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జీవన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమం ఏర్పడిందనని అన్నారు.

భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అన్నారు. నేటి తరం యువతకు డా"బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్ ,డిపిఓ నారాయణరావు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధ కులసంఘాల నాయకులు,ఆర్. భద్రయ్య, బి.సారయ్య, సంతోష్ నాయక్ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం

- జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): బాబు జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉపప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బడుగు బలహీ నవర్గాల కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి చేశారన్నారు. జగ్జీవన్‌రావ్ అందరికీ అదర్శప్రాయుడని కొనియా డారు. వివక్ష లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని, దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. కుల రహిత సమాజం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ స్పెషల్ పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనలో ముందుంటాం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయ సాధనలో బీఆర్ఎస్ పార్టీతో పాటు తాము ముందుంటామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల, స్పూర్తి,త్యాగం,చరిత్రను ప్రజలు అర్థం చేసుకుంటున్నారే కానీ ఎదిగిన నాయకులు మాత్రం అర్థం చేసుకోవడం లేదన్నారు. మంథని నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గ నాయకుడికి వత్తాసు పలుకుతూ బానిసలుగా మిగిలిపోతున్నారని, అలాంటి వారి విముక్తి కోసం, బహుజనుల రాజ్యాధికారం కోసం తన పోరాటం కొనసాగుతుందన్నారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ ఒకే సిద్దంతంతో ముందుకు సాగుతుందని, ఆనాడు అంబేద్కర్ అవమానించిన కాంగ్రెస్ పాలకులు దళితులను వాడుకుని అందలం ఎక్కుతున్నారని ఆయన వివరించారు. ఓట్ల కోసం ఎస్సీ, బీసీలను వాడుకుంటున్నారని, గత ఏడాది మహనీయుల మాసోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఉత్సవ కమిటీ వేసుకుని జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా టెంట్ వేసి తామే ఉత్సవాలు జరుపుకుంటామని గలాటా సృష్టించారని, మరి ఈనాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు ఇక్కడ టెంట్ వేసి జయంతి ఎందుకు జరిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం గత ఏడాది ఎన్నికల సమయం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఆదేశాల మేరకు దళిత నాయకులు కమిటి వేసి హంగామా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగ సామాజికి వర్గానికి చెందిన ఆరెపల్లి కుమార్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి నుంచి తొలగించారని, మాదిగ సామాజికవర్గానికి చెందిన కుమార్ ఒక పదవిలో ఉంటే చూడలేని పరిస్థితులు ఇక్కడ ఉన్నాయన్నారు. వైస్ చైర్మన్ పదవి నుంచి కుమార్‌ను తొలగిస్తే రాజోయే రోజుల్లో కుమార్‌ను అత్యుత్తమ స్థాయిలో ఉండేలా బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

బాబు జగ్జీవన్‌రాం బ్రాహ్మణ సామాజికవర్గం, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనా ఉప ప్రధానిగా అనేక సంస్కరణలు, రిజర్వేషన్‌ల, సేవలు చేశారని, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడిగా గుర్తించే తాము ఇక్కడ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేవలం తండ్రి జయంతి ఉత్సవాలు అధికారంగా నిర్వహించాలని కోరుతున్న నాయకులు మహనీయుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆనాడు ఎన్నికల సమయంలో జగ్జీవన్ జయంతిని ఎలా వాడుకున్నారో దళితులను ఎలా మభ్యపెట్టారో అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు.

# ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు.

- నివాళులర్పించిన ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి: స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవం జయంతి వేడుకలు నిర్వహించారు. బాబు జగ్జీవ జయంతి సందర్భంగా ఎంపీపీ మండల ప్రజా పరిషత్ పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, బోరింగ్ మెకానిక్ ముడుసు రమేష్ కార్యాలయ సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకై రోడ్డుకు రెండు వైపులా ఉన్న పొదలను తొలగించిన దేవాపూర్ పోలీస్ సిబ్బంది



కాసిపేట ఏప్రిల్ 5 (వుదయం విలేకరి): దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని మల్కేపల్లి నుండి వెంకటాపూర్ గ్రామం వరకు రోడ్డుకి రెండు వైపులా ఉన్న పొదల ను తొలగించడం జరిగిందని దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు వాహనదారులు ప్రమాదాలకు గురి అయ్యే విధంగా రోడ్డుకు ఆనుకొని పొదలు పెరిగాయని వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురి కావద్దని ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు రెండు వైపులా గల పొదల ను తొలగించడం జరిగిందని పద చరులు రోడ్డు పక్కన అని ఉండీ ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

# కేసీఆర్ తెలంగాణను గొప్పగా అభివృద్ధి చేశారు

- బీఆర్ఎస్ అభ్యర్థి నామకు ఘన విజయం చేకూర్చుదాం.
- ఎంపి రాజ్యసభ సభ్యులు రవిచంద్ర




వైరా ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): ఎంపీ రవిచంద్ర వైరా మీటింగుకు లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు మదన్ లాల్, రాములు నాయక్, కోటేశ్వరరావులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తనను రాజ్యసభకు తిరిగి పంపిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు ఇటీవల జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ పక్షాన రవిచంద్రను పార్టీ అధినేత నిలపడం,ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం తెలిసిందే. రవిచంద్ర చేత గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి శుక్రవారం ఉదయం నేరుగా ఖమ్మం జిల్లాకు చేరుకుని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే ఎంపీ వద్దిరాజు వైరాలో ఏర్పాటు చేసిన పార్టీ మండల,పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్, రాములు నాయక్,కొండబాల కోటేశ్వరరావులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, పార్టీ ఓకే ఒక సీటు గెలుచుకునే అవకాశం,రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం ఎంతోమంది ఆశావహులు ఉన్నా కూడా మహానేత కేసీఆర్ తన పేరునే ఖరారు చేయడం గొప్ప విషయమన్నారు. పార్టీ ఉన్నతి కోసం తాను చేస్తున్న కృషి, బీసీ బిడ్డను కావడం,బహుజనులకు అవకాశాలు పెంపొందించాలనే సదాశయంతో కేసీఆర్ తనను తిరిగి రాజ్యసభకు పంపడం జరిగిందని వివరించారు. తాను కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా, ఆదేశానుసారం పార్టీ కోసం అహర్నిశలు కృషి సల్పుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి దేశం మొత్తం మీద ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. కరెంట్,సాగు, తాగునీళ్లు పుష్కలంగా అందుబాటులోకి తెచ్చారని, దేశంలోని రైతు సంఘాల నాయకులంతా తెలంగాణకు విచ్చేసి అధ్యయనం చేసిన సందర్భాలను ఎంపీ రవిచంద్ర గుర్తుచేశారు. ఈ లోకసభ ఎన్నికలలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలందరం కూడా మరింత సంఘటితమై బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు ఘన విజయం చేకూర్చుదామని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ప్రముఖులు వెంకటేశ్వర్లు,కనకదుర్గ,పనమ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు నాయకులందరు మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 115వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# ఘనంగా దళిత ఆశ జ్యోతి మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





కాసిపేట ఏప్రిల్ 5 (వుదయం విలేకరి): కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఉ ప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట అంబేద్కర్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జాడి పోశం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం నాయకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సలహాదారు పల్లె మల్లయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని భోజపురి జిల్లాలో 2008లో జన్మించాడని పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే దళిత విద్యార్థులకు తాగునీటి కోసం ప్రత్యేక కుండలను పెడితే పగలగొట్టి నిరసన వ్యక్తం చేశాడని దళిత వర్గాల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశాడని దేశ చరిత్రలో సుదీర్ఘంగా 50 ఏళ్ల పాటు పార్లమెంటేయిన్ గా, 30 ఏళ్ల పాటు మంత్రివర్గంలో రెండేళ్లు ఉప ప్రధానిగా చేసి రికార్డు సృష్టించిన దళిత నాయకుడని కొనియాడారు. దేశానికి ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నా మనువాద బ్రాహ్మణ వర్గాల కుట్రల వల్ల ప్రధాని కాలేక పోయాడన్నారు. అంబేద్కర్ సంఘం సలహాదారు మద్దినేని చిన్న భీమయ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని జీవితాంతం దళిత ఉద్ధరణకు పాటుపడ్డ మహా నాయకుడు అని అన్నారు. అంబేద్కర్ సంఘం ఎస్టీ సెల్ ఇంచార్జి కొమ్ముల బాపు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ తన జీవితకాలం మొత్తం దళిత వర్గాల చైతన్యం వారి ఉద్ధరణ కోసం పాటు పడ్డ దళిత నేత అన్నారు. నాయక్ పోడ్ సేవా సంఘం రాష్ట్ర నాయకుడు తట్ర భీమారావు మాట్లాడుతూ బహుజన వర్గాల చైతన్యం కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడ్డ జగ్జీవన్ రామ్ లాంటి దళిత నేత జన్మదినం జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల సహాయ కార్యదర్శి దుర్గం రామచందర్, సలహాదారులు లంక లక్ష్మణ్, రామ టెంకి వాసుదేవ్, నవనందుల తిరుపతి, మైదాము రమేష్ మైనారిటీ సెల్ నాయకుడు కరీం, సభ్యులు రత్నం బానయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కరీంనగర్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): కులరహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత, దేశ స్వాతంత్రం, సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, దేశ మాజీ ఉప ప్రధాని, జాతీయ దృక్పథం కలిగిన దళితోద్ధారకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. హుజరాబాద్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు బిజెపి జిల్లా పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త అన్నారు. భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని తెలిపారు. జాతీయ ఉద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని, దేశ రాజకీయాల్లో సరికొత్త నినాదంగా మారిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని అన్నారు. ముఖ్యంగా బ్రిటీషర్స్ 1935 లో భారత ప్రభుత్వ చట్టాన్ని తీసుకోవాల్సిన సందర్భంలోనే ఆలిండియా అణగారిన వర్గాల సమాఖ్యను ఏర్పాటు చేసి దళిత బహుజన వర్గాలను జాతీయస్థాయిలో ఐక్యపరిచే కార్యాచరణకై జగ్జీవన్ రామ్ ఉద్యమించారన్నారు. జాతీయ దృక్పథంతోనే పనిచేస్తూనే దళిత బహుజనోద్ధరణకు పూనుకున్న ప్రజ్ఞావంతుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. దేశ రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని, దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ బాబూజీ అని పిలుచుకునే మహోన్నత వ్యక్తి ఆశయాలను , స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు జిల్లా కార్యదర్శి కరుణాకర్ , జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లేపల్లి రేణుక,పట్టణ ఉపాధ్యక్షులు అంకతి శ్రీనివాస్ ,సంజీవ రెడ్డి , తిప్పబతిని రాజు,యంసాని శశిధర్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్,మధిర రమేష్,భాస్కర్ యాదవ్,యాట రాజేష్ ఖన్న, కునుమ సమ్మయ్య, ఆవుల సదయ్య, సారంగపాణి, రాపాక రాజు, నీలం రవీందర్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్



అనంతపురం, ఏప్రిల్ 05: (వుదయం ప్రతినిధి) అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి డా. బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే స్వాతంత్ర సమరంలో పాల్గొని, పోరాటంలో నాయకత్వం వహించి సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, వారిలో చైతన్యం తెచ్చేందుకు అనేకమైన పోరాటాలు చేసిన పోరాటయోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. డా.బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగపరంగా దళితులకు, అణగారిన వర్గాలకు హక్కులు కల్పిస్తే అవి చట్టరూపంగా మార్చి అమలు పరచడంలో అనేక కష్టాలు ఎదుర్కొని, దళితులను చైతన్యవంతం చేసి జాగృతి వైపు నడిపించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కు దక్కుతుందన్నారు. చిన్న వయస్సులోనే శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఎన్నో పదవులను చేపట్టి గొప్ప రాజకీయవేత్తగా ఎదిగాడన్నారు.

రాష్ట్రంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాలనను సాగిస్తున్నారని చెప్పారు. అణగారిన వర్గాలకు చదువు వచ్చినప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని భావించి ఉన్నత చదువులు ఎవరికి ఆర్థికభారం కల్పించకుండా సీఎం వైఎస్ జగన్ విద్యకు పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా పేదలకు మంచి వైద్యం అందించాలని ఆరోగ్యశ్రీ లో అనేక మార్పులను తీసుకురావడమే కాకుండా కార్పొరేట్ కు దీటుగా ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి ఆదర్శం

**- జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**



గద్వాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి ఆవరణ లో ఎస్సి సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ వివక్షత లేని సమాజం కోసం పోరాటం చేశారన్నారు. ఆయన చిన్నతనం నుండే రాజకీయాలలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. చదువుకుంటేనే సమాజంలో గౌరవం పెరుగుతుందని, ఆర్థికంగాను అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నారు. ఈయన ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని, విద్య మాత్రమే మానవ ప్రగతికి ఏకైక ఆయుధమని వివరించారు.

అంటరానితన్నాని నిర్మూలించి అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు తన జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేటి రోజును యావత్ దేశ వ్యాప్తంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఆయనకు మనం అందించే గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ వీర భద్రప్ప, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, బిసి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారిణి శ్వేతా ప్రియదర్శిని, డి.ఆర్.డి.ఓ నర్సింగ రావు, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్రేసా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు...

**- పేదల ఆకలి తీర్చేందుకు మన స్తోమత ప్రకారం సేవ చేయాలి...**

**- జిల్లా కలెక్టర్ షేక్ యాసిన్ భాషా**




జగిత్యాల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మెలగాలని పేదలకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు ఐడిఓసి లో త్రేసా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్నామని రంజాన్ ప్రాముఖ్యత ను కలెక్టర్ వివరించారు పేదల ఆకలి తీర్చేందుకు మన స్తోమత ప్రకారం సేవ చేయాలన్నారు నిజాయితీగా జీవిస్తూ ఇతరులకు సహకారంతో అందించాలన్నారు భగవంతుడు మనకు మంచి జీవితాన్ని ప్రసాదించారని జన్మను సార్థకం చేసుకోవాలని తోటివారి పట్ల మంచిగా ఉంటూ ఒక అధికారిగా సహాయం చేయాలని సూచించారు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం సంసృతిని ఎప్పుడు పాటిస్తూ సోదర భావాన్ని పెంపొందించాలన్నారు ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆర్డీఓలు మధుసూదన్ ఎన్ శ్రీనివాస్ త్రేసా అధ్యక్షులు వకీల్ టి ఎన్ జీ ఓ అధ్యక్షులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు

# సర్వరాజ్ పల్లికి చెందిన పలువురు ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో చేరిక....

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్**

**- గ్రామ అభివృద్ధికి తప్పక కృషి చేస్తాం..**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సర్వరాజ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్ ఆధ్వర్యంలో సర్వరాజ్ పల్లి గ్రామానికి చెందిన పలువురు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సమక్షంలో కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో ఏ విధంగా అయితే సర్వరాజ్ పల్లి అభివృద్ధి కృషి చేశారో అదేవిధంగా సర్వరాజ్ పల్లి అభివృద్ధికి కృషి చేస్తామని కావున పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం సర్వరాజ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్ మాజీ సర్పంచ్ దానవేని మల్లయ్య ఉపసర్పంచ్ ఒట్టి సతీష్ సింగిల్ విండో డైరెక్టర్ కొక్కు ఎర్రన్న బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు తిరుపతి మండల రైతు సమన్వయ కమిటీ సభ్యులు కొక్కు గంగారెడ్డి సంఘ గంగ మల్లయ్య బిఆర్ఎస్ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్ఆర్ఐ సిమ్మల్ల మధు సంఘ చిన్న రాజన్న సంఘ రాజ మల్లయ్య కొక్కు మదన్న కొక్కు నర్సయ్య వత్తి గంగాధర్ బండార్ మహేష్ తాలూక లక్ష్మణ్ కొక్కు రాజశేఖర్ దాసరి కొండ వెంకటేష్ బంజోజి ప్రసన్న పాల లక్ష్మీనర్సయ్య పాల గంగాధర్ తాలుక రాజం బినవేని చిన్న భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# పేను( లైస్) చికిత్స పరిష్కారాల గురించి అవగాహన




గుంటూరు, ఏప్రిల్ 5, 2024: దాదాపు 50 సంవత్సరాలకు పైగా బలమైన వారసత్వంతో, విశ్వసనీయమైన పేను చికిత్స బ్రాండ్ గా గుర్తింపు పొందిన మెడికర్ , పిల్లలలో పేను సమస్యపై ఒక సమావేశాన్ని నిర్వహించింది. తమ హెయిర్ హైజీన్ మిషన్‌తో చర్చ ను నిర్వహించటం లో భాగంగా , ఏపి తెలంగాణా రాష్ట్రాల్లోని పిల్లలకు సాధారణ లక్షణాలు, నివారణ చర్యలు మరియు పేనులను తొలగించడానికి సమర్థవంతమైన పద్ధతులపై అవగాహన కల్పిస్తోంది. ఐఎంఆర్బి నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం, ప్రతి సంవత్సరం ప్రతి 3 లో ఒకరు లేదా 37% కంటే ఎక్కువ కుటుంబాలను పేను లు ప్రభావితం చేస్తున్నాయి. నేడు చాలా గృహాలు పేను దువ్వెనలను ఉపయోగిస్తున్నాయి. అయినప్పటికీ, సాంప్రదాయ పేను దువ్వెన పెద్ద పేనులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుంది, చిన్న పేనులను వదిలివేస్తుంది, ఇది పునరావృత సమస్యకు దారితీస్తుంది. మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీమతి సోమశ్రీ బోస్ అవస్తి మాట్లాడుతూ, "ఒక బ్రాండ్‌గా, వినియోగదారులకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొబ్బరి %ద% వేప యొక్క 100% సహజ యాక్టివ్‌లతో పిల్లల కోసం తీర్చిదిద్దిన సురక్షితమైన షాంపూతో కేవలం నాలుగు వారాలలో పేను తొలగింపును సౌకర్యవంతముగా మార్చింది. హెయిర్ హైజీన్ మిషన్ ద్వారా, మెడికర్ 300 పాఠశాలలు మరియు 3.5 లక్షల మందికి పైగా పిల్లలకు పేను సమస్యను ఎదుర్కోవడంలో అవసరమైన జ్ఞానం అందించింది. దేశవ్యాప్తంగా ఈ మిషన్ ను విస్తరించడం ద్వారా మా వినియోగదారులతో లోతైన బంధాన్ని నిర్మించడానికి మేము పని చేస్తూనే ఉంటాము" అని అన్నారు. ఈ సెషన్‌లో డాక్టర్ అమూల్య మైసూర్, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ %ద% డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ "తలలో పేనులు ఉండటం సాధారణమైనప్పటికీ, తరచుగా గుర్తించబడవు లేదా తప్పుగా గుర్తించబడవచ్చు, ఇది బాధిత పిల్లలకు దీర్ఘకాలిక అసౌకర్యం , సంభావ్య సమస్యలకు దారితీస్తుంది. వేప మరియు కొబ్బరి వంటి సహజ పదార్థాలు పేను సమస్యను పరిష్కరించడంలో ప్రభావవంతంగా ఉంటాయి" అని అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులలో ప్రోత్సాహకరమైన ప్రతిస్పందనను బ్రాండ్ చూసింది. పాఠశాల పిల్లల సృజనాత్మకతను వెలికితీసేలా డ్రాయింగ్ పోటీని కూడా నిర్వహించింది, ఇందులో అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొనడం జరిగింది. 1968లో ప్రారంభించబడిన మెడికర్ దేశం విశ్వసించే బ్రాండ్ గా మారింది. ఇది "పిల్లలకు సేఫ్" అని వైద్యపరంగా పరీక్షించబడింది . వాష్-ఆఫ్ షాంపూ ఫార్మాట్ (సాచెట్‌లు %ద% బాటిల్) లో అందుబాటులో ఉంటుంది.

## అనంతలో జోరుగా.. హుషారుగా.. 'ఇంటింటికీ వైసీపీ'

అనంతపురం, ఏప్రిల్ 5: ( వుదయం ప్రతినిధి ) అనంతపురం నగరంలోని 24వ డివిజన్ లో శుక్రవారం కొనసాగిన 'ఇంటింటికీ వైసీపీ'... మళ్ళీ మాకు అనంతన్నే ఎమ్మెల్యేగా రావాలని ప్రజలు హారతులు పట్టి డ్యాన్స్ లు వేశారు.

నాలుగున్నరేళ్లుగా అనంతపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని.. వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరిన నేతలు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...




జగిత్యాల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు బాబు జగ్జీవన్ రామ్ 117వ జన్మదిన వేడుకలను ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించారు ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చేసిన సేవలు భావి తరాల వారికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు ఆయన సమాజం కోసం అన్నీ వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేశారన్నారు 40 సంవత్సరాలు రాజకీయ సేవలు అందించారని 1965 లో గ్రీన్ రెవల్యూషన్ ప్రారంభించారని తెలిపారు 1971 లో ఇండియా పాకిస్తాన్ యుద్ద సమయంలో ఆయన రక్షణ మంత్రిగా పని చేశారని తెలిపారు భారత రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్రను పోషించారని తెలిపారు అస్పృశ్యత నివారణకై పోరాటం చేశారని తెలిపారు నిజమైన అర్హత కలిగిన వారికి సహకారం అందించాలన్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చరిత్ర ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు న్యాయం సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ లో జన్మించారని మూడ నమ్మకాలను రూపుమాపాడారన్నారు ఆయన చూపిన మార్గంలో నడవాలన్నారు అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆయన సేవలు శ్లాఘనీయమన్నారు ఆయన స్ఫూర్తి తోనే పోలీసు ఉద్యోగం చేస్తున్నానని తెలిపారు జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్ వందన సమర్పణ చేశారు అంతకు ముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి

**- హాజరైన కరీంనగర్ కలెక్టర్, అధికారులు**



కరీంనగర్, ఏప్రిల్,05(వుదయం ప్రతినిధి): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగ్జీవన్ రామ్ చిత్రపటా నికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నతానియల్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, డీఆర్డీఓ శ్రీధర్, కలెక్టరేటే ఏవో సుధాకర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా మెట్పల్లి పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కోరుట్ల పట్టణంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్పల్లి మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయి రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల పదాధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు...

**- స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**
**- డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయ 34వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కృషి పాడిపంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల పదాధికారులు నాయకులు కార్యకర్తలు పూసవేర్ల సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు

## పశువులు పక్షుల కోసం త్రాగునీరు ఏర్పాటు...





కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం కోరుట్ల పట్టణంలోని డివైడర్ల మధ్యలో పక్షుల కోసం చల్లటి నీటి కుండలను పశువులు మేకలు గొర్రెలు ఇతర జంతువుల కోసం కల్లూరు రోడ్డు అయిలాపూర్ రోడ్డు వేములవాడ రోడ్డు మెట్పల్లి రోడ్డు లలో నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగింది

# రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..**
**- బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు..**
**- వరి ధాన్యానికి క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ఇవ్వాలి...**
**- బిజెపి జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి..**
**- రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు చెల్లించాలి...**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి...**





కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు ఇట్టి రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చకపోగా రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైందని వెంటనే రైతులకు రెండు లక్షల రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలని అదేవిధంగా పంటలకు భీమా అందజేయాలని కోరారు అనంతరం భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని కోరారు అనంతరం భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కొనుగోలు సమయంలో తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగస్రావాన్ని మాట్లాడుతూ రైతు భరోసాలో భాగంగా రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఇదేవిధంగా భారతీయ జనతా పార్టీ కొనసాగిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి బీర్పూర్ మండల జడ్పిటిసి పాత పద్మ రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ యాదగిరి బాబు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కుక్కు గంగాధర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు నాయకులు బిజెపి మండల పట్టణ అధ్యక్షులు జిల్లా పదాధికారుల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పంట పొలాలను పరిశీలించిన చెదలు సత్యనారాయణ

**- పంటలు ఎండిపోకుండా రైతులు అధికారులతో మాట్లాడి నీటి విడుదల చేయించిన ఆది శ్రీనివాస్**
**- ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పెగ్గర్లలో వరద కాలువ పరివాహక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేదలు సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో మీరు లేకున్నా పైభాగం రెగ్యులేటర్ల దగ్గర ఉన్న వాటర్ ను అక్కడి ప్రాంత రైతులు నిలిపివేయగా ఆ ప్రాంతం రైతులతో నాయకులతో అధికారులతో చర్చలు జరిపి ఇక్కడి ప్రాంతంలో రైతులకు నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని చెప్పి వారిని ఒప్పించి ఈ ప్రాంతానికి మూడు దఫాలుగా నీటిని విడుదల చేయించి తీసుకొచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపాడు ఇక్కడి ప్రాంత రైతులు ఆనందంతో ప్రభుత్వ వి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు రైతుల బాధలు తెలిసిన వ్యక్తిగా పంట పొలాల మీద పూర్తి అవగాహన కలిగి ఉన్నటువంటి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నీటి విడుదల చేయించి పంటలు పండడానికి కారణమైనటువంటి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఇక్కడి రైతులు రుణపడి ఉన్నామని రైతులు తెలియజేశారు రైతుల కళ్ళలో ఆనందం చూడడమే ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని చెదలు సత్యనారాయణ అన్నారు ఈ కార్యక్రమంలో పాలిటెక్ గంగారం శ్రీనివాస్ అంజయ్య లవ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు...



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు శుక్రవారం కోరుట్ల కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసందర్భంగా బాబుజగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు రావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారన్నారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు రాజ్యాంగ సభలో సభ్యునిగా ఆయన పాత్ర ఎనలేనిదన్నారు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం తన జీవితం అంకితం చేశారన్నారు బాబు 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు బాబుజీగా పిలిపించుకున్న ఆయన నడిచిన బాట అనుసరించాల్సిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలు గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ రెడ్డి సంయుక్త కార్యదర్శి రాచకొండ రోజా కోశాధికారి చిలువేరి రాజశేఖర్ సాంస్కృతిక కార్యదర్శి పసియోద్దీన్ క్రీడా కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్ గ్రంథాలయ కార్యదర్శి సుతారి నవీన్ కుమార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గొనె సదానంద నేత కొంపల్లి సురేష్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లోకిని శరణ్య దీప సీనియర్ న్యాయవాదులు ఏంవి రమణమూర్తి ఓటరికారి శ్రీనివాస్ గాంధారి శ్రీనివాస్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**- బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన జువ్వాడి బ్రదర్స్**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారు భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పనిచేశారు అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారు దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం మోర్తాడు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ నాయకులు ఆడెపు మధు శ్రీరాములు అమరేందర్ మ్యాకల నర్సయ్య పేట భాస్కర్ నేమూరి భూమయ్య తునుకి సాయి చిలువేరి విజయ్ తెడ్డు విజయ్ చెట్ పల్లి లక్ష్మణ్ పసుల కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు...



జగిత్యాల ఎప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది ఉద్యోగ కార్మికుల పలు సంఘాల గౌరవాధ్యక్షులు హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో ఈ నెల 6న శనివారం నిర్వహిస్తున్నామని ఆ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం తెలిపారు ఈ సందర్భంగా వయోధికుల రక్షణ పోషణ చట్టం పై జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సఖీ సేవల పై సఖి అడ్మిన్ మనీలా లు అవగాహన కల్పిస్తారన్నారు జగిత్యాల పట్టణానికి చెందిన హరి అశోక్ కుమార్ టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుగా వివిధ ఉద్యోగ యువజన కార్మిక సంఘాలకు గౌరవాధ్యక్షులుగా సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ అసోసియేషన్స్ రాష్ట్ర కార్యదర్శి గా జిల్లా అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారన్నారు శనివారం జన్మదిన వేడుకలు జరుగుతున్న హరి అశోక్ కుమార్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ యం సంజయ్ కుమార్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ప్రభుత్వ విప్ లు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ భోగ శశిధర్ కో చైర్మన్ రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ మైనారిటీ నేత ఎండి యాకూబ్ మున్నూరు కాపు సంఘం యువజన జిల్లా అధ్యక్షులు బండారి విజయ్ బీసీ మహిళా సంఘం నాయకురాళ్లు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ తదితరులు హరి అశోక్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## అంగన్వాడీల రిటైర్మెంట్ జీవో రద్దు చేయాలి...

**- అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి**



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై వచ్చిన జీవోలో టీచర్స్ కు లక్ష ఆయాలకు 50 వేలు ఇస్తున్నట్లు ఆర్డర్ ను తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం దురదృష్టకరమని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు 40 సంవత్సరాలు పాటు తక్కువ వేతనంతో గొడ్డు చాకిరి చేపించి వయసు మీద పడిన వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడే సందర్భంగా లక్ష, 50 వేలు ముష్టి వేస్తున్నట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడం బాధ్యతా రాహిత్యమన్నారు తక్షణమే జీవోను రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు టీచర్స్ కు 5 లక్షలు ఆయాలకు ఇవ్వాలని పెన్షన్ ప్రతినెల 5000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ప్రథమ వర్ధంతి వేడుకలు...



జగిత్యాల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) ప్రజా రాజకీయాల్లో ఆదర్శ నాయకుడిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆహర్నిశలు కృషి చేసిన ప్రజానేత సుప్రీంకోర్టు న్యాయవాది మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ కొమిరెడ్డి రాములు అని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్ కొనియాడారు శుక్రవారం కొమిరెడ్డి రాములు ప్రథమ వర్ధంతి వేడుకలను టీబీసీ జేఏసీ తెలంగాణ మున్నూరు కాపు సంఘాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పుప్పాల నారాయణ హరి నర్సయ్య పటేల్ల స్మారక భవన్లో నిర్వహించి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు ఈ సందర్భంగా టిబిసి జేఏసీ జిల్లా అధ్యక్షులు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కొమ్మిరెడ్డి రాములు, విద్యార్థి దశలో 1969 తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమాన్ని విద్యార్థులు యువజన సంఘాలతో ఉధృతం చేశాడని ఆ కాలంలో తాను ఉమ్మడి జిల్లా తెలంగాణ విద్యార్థి సంఘం అధ్యక్షునిగా పనిచేశానని గుర్తు చేశారు మెట్పల్లి ఎమ్మెల్యేగా 2004 నుంచి 2009 వరకు అసెంబ్లీలో జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు తర్వాత కాంగ్రెస్ పార్టీ అనుబంధ సభ్యులుగా గ్రామపంచాయతీగా ఉన్న మెట్పల్లిని మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయించారని ఆయన హయాంలోనే మెట్పల్లి కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయించి నగర బాటలో భాగంగా అప్పటి ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని మెట్పల్లికి తీసుకువచ్చిన ఘనుడని కీర్తించారు రాములు భార్య జ్యోతి కూడా ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి సేవలందించారని తనయుడు కొమిరెడ్డి కరంచంద్ విజయ్ ఆజాదులు సైతం ప్రజాసేవలో ఉన్నారని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే మహేందర్ టీబీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్ ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కార్యదర్శి శివప్రసాద్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మంజరి మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పుప్పాల గంగాధర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పుప్పాల అశోక్ కుమార్ చిట్ల అంజన్న రవీందర్ కాస రఘునందన్ రెడ్డి హరి రవీందర్ పుప్పాల కిషోర్ కుమార్ నర్సింగారావు వోడ్నాల వెంకటేశం చిందం మనోహర్ పటేల్ కోండెంగారి శ్రీధర్ పి విజయ గంగం జలజ ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 05( వుదయం ప్రతినిధి): ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నారాయణపేట ఆరెంజ్ అలర్ట్ గా ప్రకటించిందని రానున్న మూడు రోజులలో ప్రజలు ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని తెలిపారు. బయటకు వెళ్ళితే తెల్లటి వస్త్రాలు,టోపీ ధరించాలన్నారు.మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని,ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి చికిత్స, అవసరమైన మందులు పొందాలని అన్నారు. ఓ.ఆర్.యస్. ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్

# డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన

## అయిజ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్



అలంపూర్ ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రాం గారి 117 వ జయంతి సందర్భంగా అయిజ పురపాలక సంఘం పరిధిలో ఎస్సీ కాలనిలో ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిజ మండల ప్రైవేట్ పాఠశాల ప్రధాన కార్యదర్శి గీతాంజలి స్కూల్ వెంకటేష్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారు. ఒక బడుగు బలహీన వర్గాల వ్యక్తిగా అతని చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశానికి ఎన్నో విధాలుగా సేవలను అందించిన వ్యక్తిగా 117 వ జయంతి జరుపు కుంటున్న కూడా ఈ తరం వారికి ఆదర్శప్రాయుడు, తరాలు మారినా, దశాబ్దాలు మారినా ఇప్పటికి వారిని స్మరించుకుంటున్నామంటే అది వారి గొప్పతనం అని తెలిపారు. కాకతీయ స్కూల్ రవి మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా నిలిచిన గొప్ప నాయకుడు, బహుజన బతుకుల్లో వెలుగులు నింపిన మహానుభావుడు, ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు భారత తొలి ఉప ప్రధాని సమసమాజనికి కృషి చేసిన కృషి వలుడు డాక్టర్. బాబు జగ్గివన్ రామ్ వారి సేవలు నిరంతరం మనం గుర్తు చేసుకోవాలని తెలిపారు. అక్షర స్కూల్ మహేంద్ర మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించిన మహనీయులు అని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ కాకతీయ స్కూల్ రవి, జివిఆర్ఎమ్ స్కూల్ సతీష్, కిడ్స్ హోమ్ ప్లే స్కూల్ శ్రీనివాస్, అక్షర స్కూల్ మహేంద్ర, శ్రీ చైతన్య స్కూల్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తెగిపోయిన 11 కెవి వైర్ తీవ్ర నష్టం..



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని అగ్రికల్చర్ ఫీడర్ కు సంబంధించిన 11 కేవీ విద్యుత్ తీగలు తెగి పడటంతో మంటలు చేరరేగి తీవ్ర నష్టం వాటిల్లింది తేదీ 5 4 2024 శుక్రవారం ఉదయం 10 గంటల సమీపంలో విద్యుత్ తీగలు తెగిపోయి సమీపంలోని మామిడి తోటలోని 30 చెట్లు కాయలతో పూర్తిగా దగ్ధం కాగా మామిడి తోటకు సంబంధించిన విద్యుత్ తీగలు డ్రిప్ పైపులు మంటల్లో కాలి బూడిద అయ్యాయి 11 కేవీ విద్యుత్ తీగల తెగిపోయిన విషయాన్ని రైతు ఉరుమట్ల శ్రీనివాస్ విద్యుత్ లైన్మెన్ ఏఈలకు సమాచారం చేసే వరకు వారికి తెలియకపోవడం గమనార్థం ఫోన్ ద్వారా సమాచారం అందిద్దామని ఫోన్ చేయగా వారు రెస్పాండ్ కాకపోవడంతో ఏడి రఘుపతిని సంప్రదించగా స్పందించిన ఆయన తన సిబ్బందిని పంపించి దానికి సంబంధించిన కనెక్షన్ తొలగించరు త్వరలోనే మరమ్మతులు చేపడతామని పేర్కొన్నారు సుమారు ఐదు టన్నుల మామిడికాయ తో పాటు చెట్లు కాలిపోవడంతో సుమారు మూడు లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు పంట నష్టం తో పాటు చెట్లు కోలుకోవడానికి సుమారు రెండు లేదా మూడు సంవత్సరాలు పడుతుందని అందులో కొన్ని చెట్లు పూర్తిగా కోలుకోవాలని స్థితిలో ఉన్నాయని రైతు ఉరుమట్ల శ్రీనివాస్ తెలిపారు ఎట్టి నష్టపరిహారాన్ని విద్యుత్ సంస్థ అధికారులు ఎలాగైనా చెల్లించాలని రైతు అధికారులతో విజ్ఞప్తి చేశారు లేనియెడల విద్యుత్ తీగల వల్ల ఇంత నష్టం వాటిని పూర్తి ఆధారాలతో కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వర్ధన్నపేట ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూ సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మునిసిపాలిటీ 7 వ,డివిజన్ కొనపూరం దళిత కాలనీ లో, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య,వర్ధన్నపేట మునిసిపాలిటీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగానరుకుడువెంకటయ్య,తుమ్మల రవీందర్ లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కార్మిక శాఖ వ్యవసాయ శాఖ కేంద్ర మంత్రి పదవులు అధిరోహించిన రాజకీయ దురుంధ్రుడు,దళిత జనొద్దురుడు,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు, భారత తొలి మాజీ ఉప ప్రధానిగా సేవలు అందించి పేదలు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు స్వాతంత్ర సమర యోధుడు గా,సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన దర్శకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమములో దళిత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుఐతయాకంత హన్మకొండ సుధాకర్, కొండేటిమహేందర్, మండల ప్రధాకార్యదర్శి కార్యదర్శి కొండేటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా అయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప ప్రధాని, కార్మిక శాఖ మంత్రిగా దేశ అభివృద్ధి ప్రధాతగా బాబు జాగ్జీవన్ రామ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల నిరంతర కృషికి, దేశ స్వరాజ్య%శీ%తో పాటు, దేశ పునర్నిర్మాణంలో ఎంతో ముఖ్యపాత్ర పోషించారన్నారు. మొదటిసారి అంటరానితనం, అణచివేతలకు గురైన దళితుల పక్షాన నిలబడి కుల వివక్ష పై ఆగ్రహించిన తొలి నాయకులు బాబూజీ అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, బిఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గట్టు ఎంపీపీ విజయ్ కుమార్, కౌన్సిలర్లు మురళి, దౌలు, నరహరి శ్రీనివాసులు, బిఆరెస్ పట్టణ అధ్యక్షులు గోవిందు, పట్టణ %ాజ% సెల్ అధ్యక్షులు దేవన్న, ఉపాధ్యక్షులు ధర్మానాయుడు, బిఆరెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి

**- సంతాపం తెల్పిన నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి. వీరన్న**



అలంపూర్ ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ శుక్రవారం హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో కన్నుమూశారు. గుండెపోటుతో రెండు రోజుల క్రితం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. 1983లో టెలీ ప్రాంప్టర్ కూడా లేకుండా ఆయన వార్తలు చదివేవారు. స్క్రిప్ట్ లో ఉన్న వార్తలనే బట్టీ పట్టి మరీ శాంతి స్వరూప్ వార్తలు చెప్పేవారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శాంతిస్వరూప్ మృతిపై నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న సంతాపం తెలిపి మాట్లాడుతూ తొలితరం తెలుగు న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ అనారోగ్యం కారణంగా కన్నుమూశారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. తెలుగు టీవీ వార్తలకు ఓ ఐకాన్‌గా వారు తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. ఎందరో న్యూస్ రీడర్లకు వారు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. భాష, ఉచ్ఛారణలో స్పష్టత, గంభీరమైన గొంతు, వార్తకు తగ్గట్లుగా అందులో గాంభీర్యాన్ని, ఉద్వేగాన్ని ఒలికిస్తూ వార్తలు చదివే తీరు, వివిధ అంశాలపై వారికున్న అద్భుతమైన అవగాహన వంటివి తెలుగు వీక్షకులకు శాంతి స్వరూప్ ని చేరువచేశాయని అన్నారు. సాంకేతికత అంతగా లేని రోజుల్లోనే.. టెలీ ప్రాంప్టర్ లేకుండా వార్తలు చదివేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. శాంతి స్వరూప్ ప్రభుత్వ ప్రచార సాధనమైనా దూర దర్శన్ లో తొలి తెలుగు యాంకర్. అదే దూర దర్శన్ (టీవీ )లో తెలుగు ప్రజలకు వార్తలు చెప్పిన మొదటి వ్యక్తి. 1978లో దూరదర్శన్ లో ఉద్యోగంలో చేరినా 1983 నవంబర్ 14 సాయంత్రం 7 గంటలకు శాంతి స్వరూప్ తొలి న్యూస్ బులెటిన్ ప్రారంభమైంది. 2011లో పదవీ విరమణ చేసే వరకు కూడా ఆయన వార్తలు చదివే వాడు. ఇప్పుడు న్యూస్ రీడర్స్ గా గుర్తింపు తెచ్చిన వారందరికీ మొదట గురువు శాంతి స్వరూపనే చెప్పారు. తెలుగులో తొలిసారి వార్తలు చదివిన ఆయన చెరగని ముద్రవేశారు. 1983 నవంబర్ 14 నుంచి దూరదర్శన్‌లో వార్తలు చదవడం ప్రారంభించారు. తెలుగు ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు ఆయనది. 2011లో పదవీ విరమణ చేసేవరకు దూరదర్శన్‌లో పనిచేశారు. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి సభ్యులు సంతాపం తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన జడ్పిటిసి



జన్నారం,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి) మండలంలోని తపాలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,సీనియర్ కాంట్రాక్టర్ కమ్మల సత్తయ్యను జన్నారం జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పరామర్శించారు. కమ్మల సత్తయ్య ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయనను జడ్పిటిసి గురువారం రోజున ఉదయం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అలాగే కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఈర్ల రమేష్ తల్లి ఈర్ల లింగవ్వ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని కూడా జడ్పిటిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో గ్రామలలో తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**



అలంపూర్ ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, అధికారులందరూ గ్రామాలలో తిరిగి త్రాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీ ఎల్లో జోన్ లో ఉందని, గ్రామీణ నీటి సరఫరా వంద శాతం జరగాలన్నారు. చేతి పంపు మరమత్తులను ఈ నెల 7వ తేదీ వరకు పూర్తి చేయాలని, సింగిల్ ఫేస్ మోటార్స్ వంద శాతం పని చేయాలన్నారు. అత్యవసర సమయంలో వ్యవసాయ బోర్ లను లీజుకు తీసుకొని మంచినీటి సరఫరా చేయాలని,క్లోరినేషన్ విధిగా చేయాలని సూచించారు. అందుకు అవసరమైన గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, నిధుల కొరత ఉంటే ప్రత్యేక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు.

గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. గ్రామ పంచాయితిలో మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలన్నారు. ఈ పనుల్లో నిర్లక్ష్యం తగదని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లను, క్లోరో స్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో అజార్ మోహినుద్దీన్,ఎంపీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు తప్ప రైతు సమస్యలు పట్టవా

**- సీఎం రేవంత్ రెడ్డికి డీకే అరుణ సూటి ప్రశ్న**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05( వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్న రాష్ట్ర సి ఎం.రేవంత్ రెడ్డికి రాజకీయాలు తప్పా రైతుల గోస వినిపించడం లేదని,ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు ఎప్పుడు అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సత్యాగ్రహం నిర్వహించారు. సత్యాగ్రహాన్ని ప్రారంభించిన డి.కే.అరుణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీ ల్లో రైతులకు 2లక్షల రునమాఫి రైతు బంధు కింద 15వేల రూపాయల సహాయం, వరి ధాన్యానికి క్వింటాలుకు 5 వందల బోనస్,రైతు కూలీలకు 12 వందలి జమ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజులు గడిచిపోయిన ఇప్పటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు. అంతే కాకుండా వరి పంటకు సాగునీరు అందక్క ఎండిపోతున్న సి ఎం రేవంత్ రెడ్డి కర్ణాటకలో వారి ప్రభుత్వమే ఉన్నా నీటిని వదిలించుకుని పంటలు కాపాడాలన్న ధ్యాస లేకుండా పోయిందని విమర్శించారు. కానీ విపత్కర పరిస్థితుల్లో రైతులను ఎలా ఆదుకోవాలన్న ధ్యాస లేకుండా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పతకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎకరాకు అవసరమయ్యే ఎరువులపై 19 నుంచి 20 వేల సబ్సిడీ ఇస్తున్నారని గిట్టుబాటు ధర పెంచారని,కూలీలకు రోజు కూలీ 3 వందలకు పెంచారని,తంచన్ గా ఏడాదికి కిసాన్ సమ్మాన్ కింద 6వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నారని అన్నారు. కానీ రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్ కు రైతులు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు నాయకులు సత్యయాడవ్ ,గోవర్ధన్ గౌడ్, రామచంద్రయ్య, ఎస్.విజయ్ కుమార్, నర్సింహారెడ్డి,లక్ష్మి శ్యామ్ సుందర్, సిద్ది వెంకట్రములు, రఘురామయ్య , రఘువీర్ యాదవ్,నర్సింహులు, కర్నే స్వామి,మిర్చి వెంకటయ్య, అపిరెడ్డి పల్లి రాము, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హస్పటల్ నర్సంపేట నందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

**- డాక్టర్ గోపాల్. సూపర్డెంట్ డిస్టిక్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ వరంగల్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 5: నర్సంపేట జిల్లా హస్పటల్ నందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. తదుపరి డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5 ఆయన బీహార్ రాష్ట్రం చడ వాల్ అనే గ్రామంలో జన్మించారు. ఆయన చరిత్ర అంతులేనిది పేదల కోసం ఆయన పడిన తపన పేదల బాగుండాలని అందరూ బాగా చదువుకోవాలని ప్రయోజకులు అవ్వాలని ప్రజల కోసం పోరాడిన ప్రజలే దేవుళ్ళు అనుకునే మనిషి మన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. ఆయన జ్ఞానం ఆయన ఆలోచన ఆయన తన జీవితాన్ని రాజకీయానికి అంకితం చేసి ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారు ఇలాంటి మహానుభావులు మళ్లీ పుట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ హెడ్ సిస్టర్ర్ రమ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు గా జున్ను సదానందం యాదవ్ నియామకం



హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): సామాజిక న్యాయ వేదిక వరంగల్ ట్రై సిటీ అధ్యక్షులు గా జున్ను సదానందం యాదవ్ ను నియమిస్తు సామాజిక న్యాయ వేదిక హన్మ కొండ జిల్లా అధ్యక్షులు దామెరుప్పుల శంకర్ ఉత్తర్వులు వెలువరించారు. హన్మకొండ వడ్డే పల్లి ప్రాంతానికి చెందిన జున్ను సదానందం యాదవ్ ను సామాజిక న్యాయ వేదిక గుర్తించి సామాజిక న్యాయ వేదిక అంటే సమాజంలో ఉన్న ప్రతి కులానికి జనాభా దామాషా ప్రకారం సమాన ఆర్థిక రాజకీయ అవకాశాల కల్పన కొరకు కృషి చేస్తున్నాం దానికొరకు సదానందం యాదవ్ సేవలు అవసరం అని భావించి ఈ నియామకాన్ని హన్మకొండ జిల్లా అధ్యక్షులు దామె రుప్పుల శంకర్ చేశారు. ఈ నియామకానికి సహకరించిన యేశబోయిన సాంబయ్య యాదవ్, దరావత్ దేవా నాయక్, బోల్ల మురళి యాదవ్ తదితరులకు సదానందం యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్లేష్



జన్నారం,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి) జన్నారం మండలంలోని తిమ్మాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా జునుగూరు మల్లయ్య నియమించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు నియమించామని,పార్టీని మరింత బలోపేతం చేసి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గుర్రం రాజారాం రెడ్డి,సులువ జనార్ధన్ పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించినకాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.



చెన్నరావుపెట (వుదయం న్యూస్ ప్రతినిధి) ఏప్రిల్. 5: నూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఈ రోజు ఆశీర్వదించారు..చెన్నారావుపేట మండలం కేంద్రం రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన కాంగ్రెస్ నాయకుడు కందిక సునీల్-సుశీల దంపతుల కుమారుదు పూర్ణ చందర్-శ్వేత ల వివాహ రిసెప్షన్ వేదుక,లింగ గిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంద వేణు-రేణుక దంపతుల కుమారులు అఖిల్ గౌడ్-శ్రీవాణి ల రిసెప్షన్ వేదుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వీరి వెంట యాకయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మాజీ సర్పంచ్ భద్రు నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యాక్షులు రూపిక శ్రవణ్ కుమార్, లింగగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్,బిక్షపతి,అమ్మ చిరంజీవి, చీకటి చిన్న రాజు,కుక్కల అశోక్,సప్పిడి సాగర్,తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నిజాంసాగర్, ఏప్రిల్ 05(నిజాంసాగర్ మండల వ్యాప్తంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాగి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ జగ్జీవన్ రామ్ చిత్రవటానికి పూలవమాలలు వేసి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రిగా జగ్జీవన్ రామ్ దేశానికి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలందించారనీ కొనియాడారు. మమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బలరాముడు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలు యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి...

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి**



మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 5, వుదయం జిల్లా ప్రతినిధి: ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి శుక్రవారం నాడు మహబూబాబాద్ మండలం గుండాలగడ్డ తండా గ్రామపంచాయతీ, పరిధిలో ఓపెన్ వెల్ త్రాగునీరు అందించే సోర్సులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండాకాలం దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటిపోయిన నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక వాటర్ సోర్సుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి గారు ఆదేశాలు జారీ చేశారని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. రిపేరులో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్లు వెంటనే రిపేర్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్పందన, ఉపేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభ నుండి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ప్రకటించాలి



జన్నారం,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభ నుండి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ప్రకటించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోయినాయి దేశంలో బీసీ కులాల వారికి చట్టసభల్లో రిజర్వేషన్లు లేక పోవడం వలన వందలాది ఓబీసీ కులాల వాళ్ళు అసెంబ్లీ పార్లమెంటులో అడుగు పెట్టకుండా ఇబ్బందికరంగా రాజకీయంగా ఎదగలేక పోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో బీసీ కులాల వారి మద్దతు పొందాలంటే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించడం వలన రెండు రాష్ట్రాల్లో గల 42 పార్లమెంటు సీట్లలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ పొందగలుగుతుంది కాబట్టి ఇప్పుడు జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు పొందటానికి కాంగ్రెస్ పార్టీ అధి నాయకులు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని అంగీకరిస్తూ ప్రకటించడం వలన ఓ బీ సి కులాల వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి చంద్రయ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ కే యు పి ఎస్ కన్వీనర్ కడార్ల నరసయ్య, కో కన్వీనర్ కోడిజుట్టు రాజయ్య,మంచిర్యాల జిల్లా బీసీ కేయుపిఎస్ కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాక్రమాలకు హాజరైన శ్రీను బాబు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి): మహాముత్తార%శీ% మండలంలో శుక్రవారం పర్యటించిన దుద్దిల్ల శ్రీను బాబు పలు శుభకార్యాక్రమాలలో పాల్గొన్నారు పెగడ పల్లి గ్రామంలో గుగులోత్ సాయి ప్రియ క్రాంతి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు అదేక్రమంలో గోగులోత్ హేమ ,హేమ్ సింగ్ వివాహ రిసెప్షన్ వేదుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరు మరోవైపు పెగడపల్లి గ్రామంలో అజ్మీరా సరస్వతి మోహన్ మరియు నునవత్ శరణ్య పారం సింగ్ ఇటీవల వివాహం కాగ వారి ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించరు ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష

- వరికి బోనస్ ఏది? పంట నష్టానికి పరిహారం ఏది ?
- బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్.
- ప్రభుత్వానివి బోగస్ మాటలు రైతు బీమా మరిచిన ప్రభుత్వం.
- గంట రవికుమార్ వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు.







నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 5. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటరీ అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలనీ నెరవేరుస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని వరికి ఇస్తామన్న బోనస్ ధర ఏదని వరంగల్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంజీఎం సెంటర్లో రైతు సత్యగ్రహ దీక్షను చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన అరూరి రమేష్ మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న రూ.2200 కనీస మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్‌ను కలిపి రైతులకు రూ. 2700ను చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఇస్తామన్న బోసన్ రూ.500 ఎక్కడని అరూరి ప్రశ్నించారు. ధాన్యం మార్కెట్ కు వస్తున్నా ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎందుకు ప్రారంభించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎద్దు ఎడిసిన ఎవుసం, రైతు ఎడిసిన రాష్ట్రం బావుపడదనన్నారు. రైతులను ఇబ్బంది పెడితే, ఆ రాష్ట్రం గోస పడుతోందని, రైతులను నమ్మించి మోసం చేయాలనీ చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.

**పంట బీమా ఎక్కడ గంట రవికుమార్.**

అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రైతులకు వంట బీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎందుకు బీమా సౌకర్యం ఇవ్వడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, కనీసం సాగు నీరు ఇవ్వలేని దుస్థిలో ఉందని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రైతులకు మద్దతు ధరపై బోనస్ రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు ఎందుకివ్వడం లేదని గంట రవికుమార్ అన్నారు. అలాగే రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీ వెంటనే నెరవేర్చాలని, లేదంటా బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడం సాధ్యం కాదని చెప్పే దమ్ము కాంగ్రెస్ కు ఉందా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ టి. రాజేశ్వర్ రావు, వన్నాల శ్రీ రాములు, యస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, పార్లమెంట్ ప్రభారి ఏడ్ల అశోక రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, డా.పెసరు విజయచందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్రఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి , అధికార ప్రతినిధులు బండి సాంబయ్య యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, గాడిపల్లి రాజేశ్వర్ రావు, రేసు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, సిద్ధం నరేష్, రాధారపు శివ ప్రసాద్, జల్గం రంజిత్, దామోదర రెడ్డి, బన్న ప్రభాకర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు కదారి కల్యాణి, యువ మోర్చా ఎర్రగొల్లా భరత్ వీర్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వరంగల్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా, రైతులు, బిజెపి పార్టీ జిల్లా నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**- రేవంత్ రెడ్డి ఖర్గేలు మాదిగ జాతి ద్రోహులు**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05( వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సి ఎం.రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కరెప్ప అలియాస్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించకుండా మూడు సీట్లలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాదిగ సమాజానికి ద్రోహం చేశాడని మండిపడ్డారు..మాదిగలకు ఒక్క సీటు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మొండి వైఖరికి అలాగే ప్రతి నా ఎదుగుదలలో వెనంట ఉన్నారని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలు ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహనికి పాల్పడ్డారని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టిలన్నిటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోనం మాదిగలంత ఏకమవుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ,నారాయణపేట టౌన్ అధ్యక్షులు బి.ఆనంద్ మాదిగ,ప్రధాన కార్యదర్శి టి.అశోక్ మాదిగ,ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ,కే.వెంకటేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు భీంశప్పా మాదిగ,శ్రీను మాదిగ,నగేష్ మాదిగ,లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న డాన్స్ మాస్టర్ నర్మద



జన్నారం,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి) మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన గాజుల నర్మదా గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. థియోలాజికల్ యూనివర్సిటీ నుండి కూచిపూడి నృత్యంలో డాక్టరేట్ అందుకున్నారు గురువారం రోజున హైదరాబాదులోని తెలంగాణ సరస్వత భవన్ లో యూనివర్సిటీ నుండి డాక్టర్ ప్రధానం చేశారు. నర్మదా గౌడ్ గత 15 సంవత్సరాల నుండి కూచిపూడి నృత్యంలో చేసిన కృషిని గుర్తించి యూనివర్సిటీ డాక్టర్ ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ డాక్టర్ రావడం తనకెంతో సంతోషకరంగా ఉందని ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో నటరాజ కళాక్షేత్రం నిర్వహిస్తూ అనేకమంది విద్యార్థులకు నృత్యం నేర్పుతూ విద్యార్థులచే రాష్ట్ర,జాతీయస్థాయి ప్రదర్శనలు ఇప్పించారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ డాక్టర్ నర్మదకు మండల వాసులు శుభాకాంక్షలు తెలిపారు.

## సంపన్ముడుంబై వారి క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

**- క్రోదినామ సం.లో అందరూ జాగ్రత్తగా దైవస్మరనలో ఉండాలి పంచాంగ కర్త శ్రీ వెంకటాచార్యులు.**



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 5: నర్సంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీమాన్ ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ సంపన్ముదుంబై వెంకటాచార్యులు గణించిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగమును శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధరణిశ్రీ ఫౌండేషన్ వారి సౌజన్యముతో వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు మరియు దేవాలయ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు మరియు పట్టణ పెద్దలు విటి మహిళలు అర్చకుల, సమక్షంలో ఆవిష్కరణ జరిగినది. సిద్ధాంతి వెంకటాచార్యులు మాట్లాడుతూ రాబోవు క్రోది నామ సంవత్సర ఫలితాలను సూక్ష్మంగా వివరించారు. క్రోధిలో నవ నాయకులలో ఐదుగురు పాపులు నలుగురు మాత్రమే శుభ నాయకులు ఉండడం ఉప నాయకులు 21 మందిలో 15 మంది పాపులు ఉండడం వలన దేశమంతా క్రోధముతో ఉంటూ కుటుంబాలలో పరస్పర విరోధములు కలిగి ఉంటారని రాజకీయ నాయకులలో పరస్పర విభేదాలతో పరిపాలన వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాపాతం తక్కువగా ఉందని మే నెలలో అకాల వర్షాల చేత వ్యవసాయదారులు పంటలు నష్టపోయి కొంత ఇబ్బంది పడతారని మరియు ఏప్రిల్ నుండి గురువు శుభ స్థానంలో ఉండడం వలన కొంత మంచి జరిగి అన్ని రకాల పంటలు స్వల్పంగా పండి కర్షకులకు కొంత మేలు జరుగుతుందని, చౌరత్వంన్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కరువు ఏర్పడే ప్రమాదం ఉందని వర్షాభావం తక్కువగా, తుఫాన్ ద్వారా జలాశయాలు నుండే అవకాశాలు ఉన్నాయని పరిశ్రమలకు వ్యవసాయదారులకు ఉద్యోగస్తులకు చేతి వృత్తితో జీవితం గడిపే వారికి కూడా స్వల్ప లాభము ఉందని కావున ప్రతి మానవుడు దైవభక్తి చేత తాము కొలిచే దైవ దర్శనంతో ఈ సంవత్సరం అంతా గడిపినచో కొంత మేలు జరిగి సుఖశాంతులతో వర్ధిల్లుతారని చెప్పారు. ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంచాంగం గణించడం ఒక్క జ్యోతిష్య పండితులు వెంకటాచార్య సుసాధ్యం చేశారు ఆలయం పునరుద్ధన కార్యక్రమం చేపట్టడం కూడా జరుగుతుందని చెప్పారు, రంగనాథ్ స్వామి కార్యదర్శి మాట్లాడుతూ అందరికి సుమారు 200 పంచాగలు ఉచిత వితరణ చేయడం సభాముకంగా శ్రీ వెంకటాచార్యులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించినారు. ఈ కార్యక్రమంలో మెరుగు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..



కొండపాక/వుదయం: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బాబు జగ్జీవన్‌రామ్‌ను కొనియాడారు. కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారత ప్రభుత్వం కేబినేట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా,ఉప ప్రధానిగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, మండల కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు అనంతుల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు ప్రభాస్,దయ్యాల శ్రీనివాస్, దొమ్మాట మహేష్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 6న జరిగే జన జాతర సభ విజయవంతం చేయాలి

**–10 లక్షల మంది తో జనజాతర సభ**

**– తుక్కు గూడ లో జనజాతర సభ స్థలిని పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

ములుగు, మార్చి 5, (వుదయం ప్రతినిధి ):దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయంతో ఉ ంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు



తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది అని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు

# యువరాజ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

యాదాద్రి భువనగిరి/ ఏప్రిల్ 05 వుదయం పతినిధి :–మోత్కూరు గడి బజార్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రానున్న క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా జంగ నర్సయ్య, అధ్యక్షులుగా కాశమేని మహేందర్,ఉపాధ్యక్షులు పంగ శ్రీను,ప్రధాన కార్యదర్శిగా సారగండ్ల మత్స్య గిరి, సహాయ కార్యదర్శి గా జటంగి శ్రీను, కోశాధికారి గా పిట్టల మల్లేశ్,ప్రచార కార్యదర్శి గా చిలక మర్రి రవి కుమార్ కార్యవర్గ సభ్యులుగా గుండు నర్సయ్య,పిట్టల యాదగిరి, బీనం నతీశ్, మరాటి వెంకన్న,సకినాల మహేశ్, కాశమేని రవి కుమార్, దేవీ నవరాత్రి ఉత్సవాల ఇంచార్జీ గా నల్ల రవి కుమార్, గణేష్ నవరాత్రుల ఇంచార్జీ గా తోట నరేశ్ లను యూత్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆర్గ నైజర్లు గా సకినాల సతీశ్,పురుగుల రమేశ్, జంగ





సతీష్,కన్నెబోయిన సతీష్ ,పంగ రాము, మరాటి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికల ఇంచార్జి గా కోమటి మత్స్య గిరి వ్యవహరించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మహేందర్, మత్స్య గిరి మాట్లాడుతూ ప్రజా సేవయే కర్తవ్యం అనే టాగ్ లైన్ తో 2003 నుండి సేవా కార్యక్రమాలు,నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న యువరాజ్ యూత్ అసోసియేషన్ కు సేవా కార్యక్రమాలతో మంచి పేరు తీసుకువస్తామని అన్నారు.ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా డా. బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5,(వుదయం ప్రతినిధి ),భారత మాజీ ఉపప్రధాని, బడుగు బలహీనర్గాల నాయకుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి రాజీవ్ గాంధీనగర్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా జయంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, కమ్మేట కృష్ణ, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు,16వ డివిజన్ అధ్యక్షులు ఖాదరయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

**– ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి.**

**– ఎస్ఐ మౌలానా.**



వుదయం:బయ్యారం. ఏప్రిల్ 5: చ్చే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు,అలాగే ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వీలు కల్పించడంతో పాటు వారిలో మనోధైర్యం నింపడం కోసం బయ్యారం ఎస్ఐ మౌలానా ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర బలగాలు,స్థానిక పోలీసులతో కలిసి ఆయన ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎన్నికల నియమావళి పట్ల పౌరులకు అవగాహన కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్, ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమాలకు లోబడి నడుచుకోవాలని, బాధ్యతగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అలాగే ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడితే ఎంతటి వారి పైన అయినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసిన,ప్రలోభపెట్టిన స్థానిక పోలీస్ స్టేషన్లో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలు బయ్యారం మండల వ్యాప్తంగా కవాతు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అనిల్ యాదవ్,రాము,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ నిత్యవసర సరుకులను అందజేసిన ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : భువనగిరి మండలం లోని తాజ్పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యా కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ముస్లిం 100 కుటుంబాలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది లాగా ఈ సంవత్సరం కూడా రంజాన్ పండుగ సందర్భంగా తన సొంత నిధులతో నిత్యవసర సరుకులను అందజేశామని తెలిపారు. రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు అనంతరం ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎస్.కె యాకూబ్ ఎస్.కె జాంగిర్ ఎస్.కె అహ్మద్ ఎస్కే కరీం ఎస్కే షరీఫ్ ఎస్.కె రెహమాన్ రషీద్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్ రాంపల్లి అరుణ్ కుమార్ పండుగ కిరణ్ సోమన నగేష్ బొమ్మారం బాలరాజు ర్యకాల నరసింహ ఉ డుత రాజు బిట్కూరి లక్ష్మణ్ బిట్కూరి బాలరాజ్ దేవునూరి బాలయ్య బిట్కూరి బిక్షపతి వరిగంటి విట్టల్ మరియు వివిధ సంఘాల నాయకులు ముస్లిం మైనార్టీ సోదరులు గ్రామ పెద్దలు ముస్లిం మహిళా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి/ ఏప్రిల్ 05 వుదయం ప్రతినిధి:–మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలో చెరువు కట్ట వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మరియు పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజేయు ఆధ్వర్యంలో దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కు ఘన నివాళులు



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి: దూరదర్శన్ లో తెలుగు తొలి న్యూస్ రీడర్ గా పనిచేసిన శాంతి స్వరూప్ శుక్రవారం గుండెపోటుతో మరణించగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా జిల్లా కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ దూరదర్శన్ టీవీలో తెలుగులో తొలిసారి వార్తలు చదివి ఆయనకి చెరుగని ముద్ర వేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చాలామంది న్యూస్ రీడర్గా ఎదిగారని అన్నారు. లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజా ఫస్యుద్దీన్, జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి



జన్నారం,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి) జన్నారం మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శు క్రవారం రోజున ఉదయం అంబేద్కర్ సంఘ భవనంలో అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడని అతను బాబుజిగా ప్రసిద్ధుడని,ఉప ప్రధాని తో పాటు భారత పార్లమెంట్లో 40 ఏళ్ల గా వివిధ మంత్రి పదవుల్లో కొనసాగాడని అన్నారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆలిండియా డిప్రెసిడ్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని,1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రేపు తుక్కుగుడలో జరగబోయే జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన..

**– మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**

మంగపేట, ఏప్రిల్ 5, (వుదయం. (ప్రతినిధి):˜నివారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ పిలుపు మేరకు , శనివారము రోజున అనగా రేపు తుక్కుగుడలో జరుగబోయే జన జాతర బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న మాజీ %ఖూూా% చైర్ పర్సన్ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు జననేత ప్రియతమ నాయకురాలు సోనియా గాంధీ , మాజీ ఏఐసీసీ అధ్యక్షులు వయోనాడ్ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ , రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. కావున మండలంలో నీ జిల్లా ,మండల సీనియర్ నాయకులు , సహకరా సంఘం చైర్మన్ , డైరెక్టర్లు , సర్పంచులు , మాజీ సర్పంచులు , ఎంపిటిసిలు , మాజీ ఎంపిటిసిలు , యువజన కాంగ్రెస్ నాయకులు , గ్రామ కమిటీ అధ్యక్షులు , మహిళ నాయకురాలు , నాయకులు , కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ.మైల జయరామ్ రెడ్డి



# బాబు జగ్జీవన్ రావ్ జయంతి




చింతలమానేపల్లి ఏప్రిల్ 5 ఓ (వుదయం ప్రతినిధి) మండలం తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజుగౌడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు బెజ్జూరు డిటి భీమ్లా నాయక్, పోలీస్ సిబ్బంది ఆర్ ఐ, జూనియర్ అసిస్టెంట్స్, వీఆర్ఏలు, అటెండర్స్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు..

(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా మద్నూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల పరిషత్తు కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జరిపారు బాబు జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ అనాగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది స్వతంత్ర సమరయోదిగా ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్పూర్తిదాయకమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణి ఎంపీటీసీ రచ్చ కుశాల్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సందీప్ కుమార్ అసిస్టెంట్ చంద్రకాంత్ మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవి పాల్గొన్నారు.

# నాణ్యమైన త్రాగునీటిని సరఫరా చేస్తాం..

**– త్రాగునీటి సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉంది**

**– ఆర్డబ్ల్యూఎస్ ద్వారా బోర్లను చేతి పంపులను బాగు చేయించాం**

**– ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది కలగనివ్వం**

**– ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా**

కొండపాక(కుకునూరు పల్లి)/వుదయం: కుకునూరు పల్లి మండలం మంగోల్ గ్రామంలో శుక్రవారం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఫిల్టర్ హౌస్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్స్ క్లియర్ వాటర్ రిజర్వాయర్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా ఆయన వెంట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సిఇ విజయ్ ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదని,గ్రామాలు,పట్టణాల్లో త్రాగునీటి సరఫరాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.గ్రామాలు,మున్సిపాలిటీలో ఆర్డబ్ల్యూఎస్ ద్వారా నాణ్యమైన త్రాగునీటిని సరఫరా చేస్తామనీ.దానికి సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు.ఇంటెక్ పంపింగ్, వాటర్ గ్రిడ్ ప్లాను అన్నీ ఉన్నాయని,ఇంట్రావిల్లేజ్ స్కీమ్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ పైప్ లైన్ లను ఒక నెల ముందునుండే ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిశీలించి అవసరమైన మారమ్మత్తులను చేసామన్నారు.వీటితో పాటు ప్రత్యాన్మాయంగా ఆర్డబ్ల్యూఎస్ ద్వారా బోర్లను,చేతిపంపులను రిపేర్ చేయించామనీ ,అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు కలెక్టర్ లకు ఆదేశించామన్నారు.ఎక్కడైనా నీటి సరఫరాలో ఏదైన సమస్య తలెత్తితే టైం బాండ్ ప్రకారం నీటి సరఫరాను పునరుద్దరించేందుకు చర్యలు చేపడుతున్నాం అన్నారు.ప్రతి రిజర్వాయర్ పై నిఘా ఉందనీ,ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాటు చేస్తామన్నారు.మెదక్ లో లాగా ఇంట్రావిలేజ్ పైప్ లైన్ కు సమస్య వచ్చిన తట్టుకునేలా అన్ని అల్టనేటివ్స్ బోర్ వెల్, హ్యాండ్ పంప్ వర్కింగ్ కండిషన్ లో ఉంచేలా సంభంధిత అధికారులను ఆదేశించామన్నారు.ఎట్టి పరిస్థితిలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది కలగకూడదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నారన్నారు.అలాగే సంబంధిత శాఖలతో చీఫ్ సెక్రెటరీ నేరుగా రెగ్యులర్ గా రివ్యూ చేస్తున్నారనీ తెలిపారు.నెలరోజులలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ ద్వారా గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థ చాలా ప్రతిష్టంగా ఉందనీ.అవసరమైతే అయితే గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా కూడా సరఫరా చేస్తామన్నరు.నీటి సరఫరాకు ఎలాంటి సమస్య రాదనీ,వస్తే ప్రత్యాన్మయ నీటి సరఫరా ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ ల వద్ద



ప్రత్యేకంగా నిధులు అందుబాటులో ఉ న్నాయన్నారు.జులై వరకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బంతిగా చర్యలు చేపట్టాం అన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలి

**– రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్.**



లక్షెట్టిపేట ఏప్రిల్ 5: (వుదయం విలేకరి): రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పెల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రనికి చేరుకున్న రాజ్యాంగ రక్షణ యాత్రకు స్వాగతం పలికిన మాలమహానాడు రాష్ట్ర, జిల్లా నాయకులు,మహిళా సంఘనాయకురాలు,ప్రజాసంఘాలు

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రాజ్యాంగ రక్షణ యాత్ర ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ........ఎస్సీ బీసీ మైనార్టీ అన్ని కులాల.మతాల వారికి రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని బిజెపి మధ్యయుగం నాటి పాలన కొనసాగిస్తుందని ప్రజలను కులాలుగా మతాలుగా విడగొడుతుందని మతాల మధ్య చిచ్చు పెడుతుందని తన రాజకీయ లబ్ధి కోసం నీచానికి దిగుతుందని రాజ్యాంగం ఉంటే దేశ పౌరులకు రక్షణ ఉంటుందని హక్కులు ఉంటాయని హక్కులు ఉంటే సమస్యల పరిష్కారం ఉంటుందని ఈ దేశ పౌరులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని 8వ తేదీన జరిగే రాజ్యాంగ రక్షణ యాత్ర ముగిపు సభను విజయవంతం చేయాలని నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలో నీ మౌలిక సూత్రాల పునాదుల ధ్వంసం అవుతున్నాయి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని వరకు తెగించారు కులాలు మతాలు ఆధారంగా వరిపాలన కొనసాగించాలని భావిస్తున్నారు మనిషిని మనిషిగా చూడకుండా చూస్తూ ఈ దేశ రక్షణ కవచమైన భారత రాజ్యాంగంపై గౌరవం లేకుండా వివరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును ప్రతి ఒక్కరం ఖండించాల్సి ఉందని ఈ రాజ్యాంగ రక్షణ యాత్ర చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జై భీమ్ సైనిక దళ్ కోన్వీనర్ అసాదిపురుషోత్తం, జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గరిసే రామస్వామి జిల్లా ఉపాధ్యక్షులు జింజుపల్లి నర్సింగ్, నంది నారాయణ, సురిమిల్ల రంజిత్ భీమిని సాయి కర్రె శ్రీనివాస్ మాలే శేఖర్ బొడ్డ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఫిర్యాదుదారులకు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత




నిజాంసాగర్, ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని ఇద్దరు బాధితులు తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు నిజాంసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి సెల్ఫోన్ వివరాల ఆధారంగా సి ఈ ఐ ఆర్ వెబ్ సైట్ సహాయంతో వారి ఫోన్ లొకేషన్ ప్రకారం ఇద్దరి సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకున్నట్లు నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ తెలిపారు. వెంటనే ఫిర్యాదుదారులైన మంగళూరు గ్రామానికి చెందిన పి. హన్మండ్లు, నడుమి తాండ గ్రామానికి చెందిన కడావత్ సరిత లకు సమాచారం అందించి వారి మొబైల్ ఫోన్ లను శుక్రవారం వారికి అందించడం జరిగిందనీ పోలీసులు వెల్లడించారు. ఎవరైనా వ్యక్తులు తమ మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్నట్లయితే వాటికి సంబంధించిన పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఫిర్యాదు చేయాలని పోలీసులు మండల ప్రజలకు సూచించారు. పోలీసుల ద్వారా మొబైల్ ఫోన్ లను అందుకున్న ఇరువురు ఫిర్యాదుదారులు వారికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



లక్షెట్టిపేట ఏప్రిల్ 5 ( వుదయం విలేఖరి ):– భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయాలతో పాటు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని అంబేద్కర్ సంఘ భవనంతో పాటు, మండలంలోని రంగపేట అంబేద్కర్ వారసుల కాలనీలో జయంతి జరిపారు. భారతదేశ చరిత్రలో జాతీయ మహానాయకుడిగా డాక్టర్ నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ తరువాత భారత జాతీయ రాజకీయ సామాజిక రంగాలను అంతగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. 1908 వ సంవత్సరంలో జన్మించినారు. బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు చేసిన నాయకుడు భారతదేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఆయన జయంతి ఉత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది, అతని అడుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్, కలమడగు సిసింద్రీ,మేది మల్లేష్, కలమడుగు నర్సయ్య, చొప్పదండి సత్తయ్య,ముడావత్ వెంకటేష్, మరమం సతీష్, చిప్పకుర్తి కిషన్, కళమడుగు శ్రీకాంత్,మంతెన ప్రదీప్తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**– జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 05( వుదయం ప్రతినిధి): పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ముఖ్యం అని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్లో స్పెషల్ పార్టీ పోలీసులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఏ టీం, బి టీమ్ రెండు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. 12 ఓవర్ల మ్యాచ్ లో ఏ టీమ్ 96 పరుగులు చేయగా, బి టీమ్ 11 ఓవర్లలో ఛేదించి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ మొదటగా టాస్ వేసి రెండు టీం సభ్యులను పరిచయం చేసుకొని అందరు బాగా ఆడాలని సూచించారు. అనంతరం ఎస్పీ మొదట బ్యాటింగ్ చేసి పోలీసులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండుటకు ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక ఆట పై మక్కువ చూపాలన్నారు. పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ విరామకాల సమయాల్లో క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెట్టింపు ఉత్సాహంతో బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పోలీసులకు సూచించారు. ఎన్నికల తర్వాత సర్కిల్ పోలీస్ స్టేషన్ల వారిగా స్పోర్ట్స్ మీట్ కండక్ట్ చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, డి సి ఆర్ బి డి ఎస్ పి మహేష్, ఎస్బిసిఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఎస్సై లు భాగ్య లక్ష్మి రెడ్డి, శివ శంకర్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# ఏనుగు దాడి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు....!



కోమురం భీమ్ అసిఫాబాద్, వుదయం ప్రతినిధి: గురువారం రోజునా ఏనుగు దాడిలో, మరణించిన పేంచికల్ పేట్ మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన, కారు .పోచ్చన్న , కుటుంబాన్ని పరామర్శించి. ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, ఆర్థికసాయం అందజేసిన.సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్ , ఆయన మాట్లాడుతూ. అటవీశాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, వెంటనే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ కోఆర్డినేటర్ అనిల్ గౌడ్ గ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్ల తిరుపతి , మండల మాజీ సర్పంచి ఉపాసి. సంజీవ్ , మండల అధ్యక్షులు బోయార్ బందు మండల యూత్ అధ్యక్షులు ఏలకరి .లచ్చన్న , మరియు %ూ% సెల అధ్యక్షులు సుంకే. తిరుపతి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు......!

# పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జన్నారం,ఏప్రిల్ 5(వుదయం ప్రతినిధి) మండలంలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. డిఆర్డిఏ,ఐకేపీ అధ్వర్యంలో ఇందనపల్లి, మురిమడుగు,కలమడుగు,కిష్టపూర్, దేవుని గూడ,,రోటిగూడ,రాంపూర్,కవ్వాల్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలని శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలని దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఏం సీహెచ్.బుచన్న,జీపీ స్పెషల్ ఆఫీసర్ రాజ్ కుమార్,మండల సమాఖ్య ప్రతినిధులు, ఆయా గ్రామాల సీసీ లు ,విఓఏలు ,రైతులు పాల్గొన్నారు.



మద్నూర్ మండల కేంద్రంలోని నూతన గృహప్రవేశం కార్యక్రమం తో పాటు పలు శుభ కార్యక్రమం పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తో పాటు కార్యకర్తలు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 7న ముస్లిం సోదరులకు శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్5(వుదయం ప్రతినిధి): ఈనెల 7వ తేదీన మహాదేవపూర్ మండల ముస్లిం సోదరులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందు ఇస్తున్నట్లు మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ అహ్మద్ ఖురేషి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఉంటున్న మహాదేవపూర్ ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి ముస్లిం సోదరులతో ఇస్తారు ఇందులో పాల్గొంటారని తెలిపారు మహాదేవపూర్ మండలంలోని ముస్లిం మైనార్టీ ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు

# స్థానికుడిని గెలుపించుకుందాం

**- వలస వాదిని తరిమి కొడదాం...**

**– అచ్చంపేట నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం...**

**– ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్...**




అచ్చంపేట2024 ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...రానున్న రోజుల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి స్థానికుడు అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలుపించుకుందామని, వలస వాది అయిన మల్లురవి నీ తరిమి కొడదామని నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %డ% అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బికె ప్యాలెస్ ఫంక్షన్ హాలులో జరిగిన అచ్చంపేట నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రసంగించారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రసంగిస్తూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ వంద రోజులు పూర్తి అయిన రుణమాఫీ చేయలేదని, ఇది పేదల కాంగ్రెస్ పార్టీ కాదని, రైతులను మోసం చేసే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం పొంది ప్రజలకు అన్యాయమే చేస్తుంది తప్ప న్యాయం చేయడం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి బనాయిస్తే విషయం తెలిసిన మరుక్షణమే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మీ అందరి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని గువ్వల బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు రంగినేని అభిలాష్ రావు, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సమాజ సేవ గుణవంతుడికి అరుదైన గౌరవం



బెల్లంపల్లి, ఏప్రిల్5 (వుదయం ప్రతినిధి): మానవ సేవే మాధవ సేవ అనే కవితను చిన్నప్పుడు మనం చదువుకున్నాం కానీ అందులో ఉన్న అర్థాన్ని అర్థం చేసుకొని తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన అశోకుడికి తట్టిన ఆలోచన. సేవే లక్ష్యం ..ప్రేమే మార్గం అనే నినాదంతో నిరుపేదలకు తనవంతు బాధ్యతగా కొంతమేర సేవ చేయాలని సంకల్ప దీక్షకు పూనుకున్నాడు. మంచిర్యాల పట్టణంలో మయూరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించి నిరుపేదలకు ఉపాధి కల్పించి ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి సేవాగుణం చాటుకున్నారు. అంతేగాక తన ఆసుపత్రిలో నే కాక మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి కూడా తరలించి వారికి కొంత ఆర్థిక సహాయం సమకూర్చి పలువురితో శభాష్ అనిపించుకున్నారు. అలాగే మయూరి ట్రస్టు ఆధ్వర్యంలో గంగాపూర్ ,వేలాల ,బుగ్గ జాతర తదితర దేవాలయాలు కూడా సిబ్బందిని సమకూర్చి భక్తులకు కూడా మజ్జిగ వంటి ఉపశమన ప్యాకెట్లను కూడా అందజేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు సైతం అశోక్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇంతటి ప్రతిభను గుర్తించి హైదరాబాదులోని రవీంద్రభారతి లో జంగంపల్లి అశోక్ కుమార్ ను నంది ప్రతిభ అవార్డుతో పాటు శాలువాలతో ప్రశంస పత్రం అందజేషి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆపదలో ఉన్నపుడు తమకు ఉన్నదాంట్లో ఎంతో కొంత ఆర్థిక సాయం చేయాలని కోరారు. పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు అశోక్ కు అభినందనలు తెలిపారు.

# రైతులు అధైర్య పడొద్దు. రైతులను పరామర్శించి ధైర్యం చెప్పిన కేసీఆర్. ముగ్దుంపూర్‌లో కేసీఆర్ పిలుపు.



కరీంనగర్,ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు.. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి.జమిలోద్దిన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక (ఎప్రిల్ 5) జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి.జమిలోద్దిన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య , మొగడంపల్లీ యం.పి.పి. ప్రియాంక గుండారెడ్డి, జహీరాబాద్ మండలం వైస్ యం.పి.పి. రాములు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముబీన్, మాజీ కౌన్సిలర్లు శేఖర్, అక్తర్ గోరీ, డిసిసి ప్రధాన కార్యదర్శి ధనసిరి. మల్లారెడ్డి, మాజీ ఏ ఏం సి వైస్ చైర్మన్ అక్బర్, అర్షద్ పటేల్, అల్గోల్ మాజీ యంపిటిసి.మల్లారెడ్డి, అల్లీపూర్ సుభాష్ రెడ్డి, అల్లీపూర్ జుబేర్ (మాజీ సర్పంచ్), అనంత నవీన్, హర్షవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, బర్కత్, జగదీశ్వర్ రెడ్డి, నర్సింహా యాదవ్, నాసేర్, ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5,(వుదయం ప్రతినిధి ),తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంఎల్సి మహేందర్ రెడ్డి, ఎంఎల్సి మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూన శ్రీనివాస్ గౌడ్, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరిక కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్



హనుమంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు.

కరీంనగర్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని సివిల్ హాస్పిటల్ చౌరస్తాలోని విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం పల్లి బాబు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, చెర్ల పద్మ, లతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ శాఖ మంత్రిగా ,రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పలు పదవులు చేపట్టి పేద బడుగు, బలహీన వర్గాల వారి కోసం జీవితాన్ని ధారపోసిన వ్యక్తి అని, ఆయన సేవలను కొనియాడుతూ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగిందని, జగ్జీవన్ రామ్ దళితులకు మార్గదర్శకుడిగా దిశా ,దశ నిర్దేశం చేసినటువంటి వ్యక్తి అని, ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ ఉప ప్రధానిగా ఎదిగిన వ్యక్తి అని, నేటి యు త జగ్జీవన్ రామ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్ ,కొరివి అరుణ్ కుమార్,వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మంద మహేష్, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కామరెడ్డి రామిరెడ్డి, రామిడి రాజిరెడ్డి, సముద్రాల అజయ్, బొబ్బిలి విక్టర్, వంగల విద్యాసాగర్ , జీడి రమేష్ ,ముల్కల ప్రవీణ్, సిరాజ్ హుస్సేన్, పోరండ్ల రమేష్, నెల్లి నరేష్, కుర్ర పోచయ్య, రోళ్ళ సతీష్, కుంభాల రాజకుమార్, సిరికొండ శివప్రసాద్, హస్తపురం తిరుమల,కంపెల్లి కీర్తి కుమార్, ఎస్డి అజ్మత్, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, తదితరులు పాల్గొన్నారు. నేడు హైదరాబాదు లోని తుక్కుగూడ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి–డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ ,శాసనసభ్యులు మానకొండూరు నియోజకవర్గం నేడు శనివారం



రోజున సాయంత్రం 5 గంటలకు హైదరాబాదులోని తుక్కుగూడ లో జరిగే జన జాతర సభకు యువనేత రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులతో పాటు ముఖ్య నాయకులు హాజరవుతారు, కావున ఇట్టి బహిరంగ సభకు జిల్లాలోని నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ పక్షాన కోరుతున్నాను.

# డా. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5,(వుదయం ప్రతినిధి): స్వర్గీయ డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంఎల్సి మహేందర్ రెడ్డి, ఎంఎల్సి మహేశ్ కుమార్ గౌడ్, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి, టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి



భూపతిరెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ

చింతలమానేపల్లి, ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి) ఆసిఫాబాద్ జిల్లా లోని చింతలమానేపల్లి మండలంలోకి ప్రవేశించిన ఒక ఏనుగు ఇప్పటివరకు ఇద్దరి మృతి కి కారణమైనట్టుగా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. చింతలమానపల్లి, పెంచికల్ పెట్, దహెగాం, బెజ్జూర్ మండల చుట్టుపక్క గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఎవరు కూడా ఒంటరిగా చేను, పొలాల వైపు వెళ్లకూడదని, ఒంటరిగా ఇండ్ల నుంచి ఎవరు బయటికి రాకూడదని , భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు. అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాల ద్వారా ఏనుగు జాడ కోనం ప్రయత్నిస్తున్నట్టుగా తెలియజేశారు. అలాగే శుక్రవారం కౌటాల సిఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్, టి ఎస్ ఎస్ పి 40 మంది బలగాలతో



బాబా పూర్, రవీంద్ర నగర్ గ్రామాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ బలగాలతో కలిసి వాహన తనిఖీ నిర్వహించి వాహనదారులకు రోడ్డుపై జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయ సీటు సాధించిన కుశనపల్లి శ్రీరాం




బెల్లంపల్లి, ఎప్రిల్5 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన కుశనపల్లి శ్రీరాం అనే విద్యార్థి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు వారి తల్లిదండ్రులు మీనా లక్ష్మణ్ తెలిపారు. శ్రీ రాం తల్లి అంగన్వాడీ టీచర్ కాగా తండ్రి టెంట్ హౌస్ తో జీవనం గడుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక పాఠశాలలో 5వ తరగతి చదివి నవోదయ ఎగ్జామ్ రాసి వేల మంది పోటీపడ్డ పరీక్షలో తమ కుమారుడు విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. నవోదయ సీటు సాధించిన శ్రీరాం ను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

# భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్

**– బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలో**

**– బినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద ఉన్న వారి విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళు లర్పిం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనంతరం వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని,దళితసమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను



నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ... కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ' గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య %పూజజ% మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం...

**– ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ 129 –సూరారం డివిజన్ సూరారం మెయిన్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డా. బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అంచెలంచెలుగా ఎదుగుతూ భారతదేశంలో ఎన్నో సంస్కరణలు చేపడుతూ ఉప ప్రధానిగా స్థాయికి ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ ను ఆశయ సాధనకై అందరూ పని చేయాలని వారి సేవలు సదా చిరస్మరణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గట్టు అశోక్, భూదాల విజయభాస్కర్, ఆర్.సిద్దయ్య, అమర్ బాబు, రవీందర్, సత్యనారాయణ, జీజే.రత్నం, అరుణ, వాణి, శ్యామల, అనిత, శివ, ఎన్.ఎస్.రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జనజాతర సభను విజయవంతం చేయాలి

**– ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి**




నాగర్ కర్నూల్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించడానికి శనివారం తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో లక్షలాదిమంది తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ఏ విధంగా విజయవంతం చేశారో అదే విధంగా ఎన్నికల శంఖారావాన్ని పూరించి మేనిఫెస్టోలో విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించే సభకు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎండ వేడిని అధికంగా ఉన్న సందర్భంలో జాగ్రత్తలు తీసుకుంటూ బహిరంగ సభకు తరలిరావాలని ఆయన కోరారు దేశంలో నరేంద్ర మోడీ పాలనను గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా రేపు జరిగే బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తరలిరావాలని కోరారు ఈ సందర్భంగా పార్లమెంటు అసెంబ్లీ కోఆర్డినేటర్లు అనితారెడ్డి ప్రసంగించగా నాయకులు హబీబ్ తైలి శ్రీను వెంకటయ్య నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శమూర్తి బాబు జగ్జీవన్ రామ్



ముధోల్:ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శమూర్తి బాబూ జగ్జీవన్ రావ్ అని ముధోల్ మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లో శుక్రవారం బాబు జగ్జీవన్ రావ్116 జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక స్పృహతోనే సామాన్యుడు అసమాన్యుడుగా ఉద్భవిస్తాడు అన్నారు. అనుకున్నది సాధించుకొనే వ్యక్తి మన బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. రాజకీయంలో అతని జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను యువతకు తెలియ చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన బాబు జగ్జీవన్ రావ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో సజీవంగా ఉన్న ధీరోదాత్తముడు, దార్శనీకుడు విద్యావేత్తగా వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసిన భారత తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో భోజరాం,ఖలీద్ పాటిల్, అబ్బయ్య, సాయిలు, నరేష్ పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కోల ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా సయ్యద్ జమాలుద్దీన్ నియామకం.

కరీంనగర్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పలు నియామకాలు చేపట్టడం జరిగింది. చొప్పదండి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది కోల ప్రభాకర్ ని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మరియు కరీంనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేత జమాలుద్దీన్ ని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేసినారు.జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కోల ప్రభాకర్, సయ్యద్ జమాలుద్దీన్ తమ నియామకం పట్ల జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ కి, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీ పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను ఆరోపణలను తిప్పికొడతామని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి: సిపిఎం ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ.. సెక్యులర్ దేశంగా ఉన్న భారతదేశాన్ని కులాల పేరుతో విభజించడం మతాల మధ్యన చిచ్చులు పెట్టడం సరైనది కాదని దేశంలో నెలకొన్న సెక్యులరిజాన్ని కాపాడం కోసం అందరూ ఐకమత్యంగా ఉండాలని వారు అన్నారు. ఇఫ్తార్ విందులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, మండల కార్యదర్శి బోలగాని జయరాములు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, కొల్లూరి ఆంజనేయులు, దశరథ, రమేష్, పోశయ్య, సాయిలు, రోమన్, మాజీ సర్పంచ్ రేగు సిద్ధయ్య, సీనియర్ నాయకులు బాల్ద యాదగిరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్

కరీంనగర్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీప దాస్ మున్షి కోడూరు సత్యనారాయణగౌడ్ కి మరియు బిఆర్ఎస్ నేత బూస అంజయ్య యాదవ్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కోడూరు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు మరియు దేశ



సమైక్యత కోసం సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో అఖిల భారత కాంగ్రెస్ అనుసరిస్తున్న సిద్ధాంతాలను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని రేపు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటు ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రాష్ట్ర ఓబిసి సెల్ సమన్వయకర్త మద్దికుంట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.